యూరియా కోసం బారులు..

- ఒక్కోరైతుకు 5 బస్తాలు
- ఆధార్ కార్డు జీరాక్స్‌తో రైతులు లైన్


పెద్దవూర


హాలియా

నవతెలంగాణ -పెద్దవూర

కొంత కాలంగా జిల్లాలోని పలు మండలాల్లో యూరియా కొరత తీవ్రంగా నెలకొంది. మంగళవారం జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలకు యూరియా రావడంతో పెద్దవూర మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం ముందు సుమారు 200 మంది రైతులు తమ ఆధార్ కార్డుజీరాక్స్ లతో, 34 డిగ్రీల ఎండలో బారులు తీరారు. లోడు వచ్చిన గంట లోపే యూరియా బస్తాల కోసం ఎండను సహితం లెక్క చేయకుండా బారులు తీరారు. కొంత కాలంగా

యూరియా రాకపోవడం తో రైతులు ఆందోళన సాగింది.సహకార సంఘాలలో యూరియా రావడం తో రైతులు ఒక్కసారిగా క్యూ కట్టారు.రైతులు ఆటోలుర, ట్రాక్టర్ల తో పీఏసీఎస్ గోదాము ముందు తమ వాహనాలతో లైన్ ఏర్పడింది.నియోజకవర్గం లో ఎడమ కాలువ, వరద కాలువ కింద రైతులు 70 వేల ఎకరాలకు పైగా వరి సాగు చేశారు.ఖరీఫ్ తో పాటుగానాగార్జున సాగర్ ఎడమ కాలువ కాలువ దీంతో యూరియా అవసరం రైతులకు ఏర్పడింది.

ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికి యూరియా సప్లై చేస్తామని తెలిపారు.స్టాక్ ఉన్నంత వరకు రైతులకు యూరియా ఇస్తామని మళ్లీ రెండు, మూడు రోజుల్లో యూరియా వస్తుందని తెలిపారు.

హాలియా : అనుముల మండలం హాలియా లో కొత్తపల్లి ప్రాథమిక సహకార సంఘం వద్ద యూరియా కోసంమంగళవారం రైతులు బారులు తీరారు. ప్రైవేట్ వ్యాపారులు యూరియా రేటును అడ్డగోలుగా పెంచి అమ్ముతున్నారని తద్వారా రైతులు తప్పని పరిస్థితుల్లో సహకార సంఘం వద్ద ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు అంటున్నారు. వ్యవసాయ అధికారులు ఉన్నతాధికారులు తక్షణం స్పందించి ప్రైవేటు వ్యాపారులకు ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మార్చ్ 5నుండి ఇంటర్ వార్షిక పరీక్షలు

- జిల్లావ్యాప్తంగా 28,722 మంది హాజరు
- హెచ్‌పీసీ ఫ్లయింగ్ స్క్వాడ్ నియామకాలు
- హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఆపొద్దు
- జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి దస్రు నాయక్

నవ తెలంగాణ -మిర్యాలగూడ టౌన్

వచ్చేనెల 5వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్ వర్ష పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లావ్యాప్తంగా 28,772 మంది ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు హాజరు కానున్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు విద్యాధికారి దస్రు నాయక్ కన్వీనర్‌గా డీఈసీ కమిటీ ఏర్పాటు చేశారు. వీరితో పాటు రెండు హెచ్‌పీసీ కమిటీలు రెండు ఫ్లయింగ్ ఏడు సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశారు. బీసీలో విద్యాధికారి ప్రసన్నతో పాటు ఎం. శ్రీదేవి , బి .ధనరాజు, ఎండి.ఇస్మాయిల్ ఉన్నారు.


ఫైల్

జిల్లా వ్యాప్తంగా 52 కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. దీంతో పాటుగా కంట్రోల్ రూమ్ ఇన్చార్జిగా సీనియర్ అసిస్టెంట్ టి సందీప్ ను నియమించారు. మార్చి 5వతేదీ నుండి ప్రారంభమయ్యే ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 11,706 మంది 12389 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు హాజరుకానున్నారు. వీరితో పాటుగా మొదటి సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు 2,2 86 రెండవ సంవత్సరం విద్యార్థులు 2,3 41 మంది పరీక్షలు రాయండి. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా ఫీజు పెట్టడంతో అలాంటి వారికి ఇబ్బందులు కలగకుండా ఇంటర్మీడియట్ బోర్డు తమ హాల్ టికెట్లను నేరుగా పొందవచ్చునని న వ గా చా రా న్ని ఇవ్వటం జరిగింది.

హాల్ టికెట్ ఆపొద్దు : ఆర్ఐఓ

మార్చి 5వ తేదీ నుండి జరుగనున్న ఇంటర్ పరీక్షలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు అన్ని పూర్తి చేసామని ఆర్ఐఓ దస్రునాయక్ తెలిపారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ పరీక్షలను సజావుగా జరిగేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు కూడా హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దని కోరారు.

హాల్ టికెట్లలోనే సమస్త సమాచారం పొందుపరిచారని తెలిపారు హాల్ టికెట్లను నేరుగా విద్యార్థుల సెల్‌ఫోన్లకు లింక్ పంపుతారని తెలిపారు. విద్యార్థుల పేర్లతో పాటు ఇతర వివరాలు, పరీక్షా కేంద్రాలు చిరునామాలు, క్యూఆర్ కోడ్ తెలిసే విధంగా ముద్రిస్తారని తెలిపారు. హాల్ టికెట్ లపై కంట్రోల్ రూమ్ నెంబర్ ముద్రించబడి ఉంటుందని వివరించారు. ఈ పాఠశాలల యజమాన్యాలు ఫీజులపై ఒత్తిడి చేసే అవకాశం ఉండదని తెలిపారు. కోడ్ తో రూట్ మ్యాప్ స్పష్టంగా ఉంటుందని విద్యార్థులు సులువుగా తమ కేంద్రాలను తెలుసుకోవచ్చని వివరించారు.

నివాళులర్పించిన బత్తుల ఉషయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణ వెళ్లాం ల గ్రామ ఉపసర్పంచ్ వెల్లంల గోపాల్ రెడ్డి గారి నానమ్మ చనిపోవడంతో మంగళవారం ఆమె మృత దేహాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిరుమర్తి ధర్మయ్య ,పల్లె నరేందర్ రెడ్డి ,కొంపల్లి సైదులు ,బోడుగస్వామి సోమనబోయిన మధు ,చాడ రాజిరెడ్డి ,విశ్వనాధుల గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్లకు 27న సెలవు

- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఈ నెల 27 న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగి ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగానుఈ నెల 27న ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో రిజిస్టర్డ్ ఓటర్లకు ఇది వర్తిస్తుందని, తెలిపారు.ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సాగర్‌లో ఎన్‌సీడీ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

నవ తెలంగాణ- నాగార్జునసాగర్

నందికొండ మునిసిపాలిటీ పరిధిలో నాగార్జునసాగర్ లో నాన్ కమ్యూనికల్ డిసీజెస్(ఎన్‌సీడీ) స్పెషల్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నామని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం నాగార్జునసాగర్ లోని హిల్‌కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో 30 ఏండ్లు నిండిన వారికి బీపీ, షుగర్ సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో మూడు, నాలుగు రోజులపాటు తమ సిబ్బంది పరీక్షలు నిర్వహించి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కమలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి, సావిత్రి ,లింగయ్య ,తిరుమల చారి ,అంగన్వాడీ టీచర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పేదలకు... ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

- మార్చి 6న పట్టణ పేదల సదస్సు
- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం



నవ తెలంగాణ -క్లాక్ టవర్

గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ పేదలకు అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవన్లో నిర్వహించిన ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12,000 ఇస్తున్న దానిని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న భూమిలేని పేదలకు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 6న ఆధ్వర్యంలో పట్టణ పేదల సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూమిలేని వారు గ్రామాల్లో ఉన్నవారే పేదల పట్టణాల్లో భూమిలేని వారు పేదలు కాదని ప్రశ్నించారు నల్లగొండ పట్టణంలో ఏడు విలీన పంచాయితీలు చర్లపల్లి అర్జలబావి మర్రిగూడెం మామిళ్ళగూడెం గంధం వారి గూడెం కేశరాజు పల్లి శేషమ్మ గూడెం మరియు శివారు ప్రాంతాలైన పెద్ద బండ, పానగల్లు, గొల్లగూడెం, పాతబస్తీ, మన్యం చెల్క ,తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, ఇల్లు స్వాధీన పరచాలని మార్చి 10న తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో వేలాదిమంది వార్డు సభలలో ఇంటి స్థలం లేని వారు దరఖాస్తులు పెట్టుకున్నారని ప్రభుత్వం వెంటనే భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున స్థలం కేటాయించి కేంద్రం ఐదు లక్షలు, రాష్టం ఐదు లక్షలు మొత్తం పది లక్షల ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, తుమ్మల పద్మ , అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, పాక లింగయ్య, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, గంజి నాగరాజు, సలివోజు సైదాచారి, మారగోని నగేష్, గుండాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

తాగడానికి...

నీళ్లు ఇవ్వండి సారూ...





నవతెలంగాణ -చింతపల్లి

తాగడానికి నీళ్లు ఇవ్వండి సారూ.. అని మహిళలు ఖాళీ బిందెలతో మంగళవారం మండలంలోని కురుమేడు గేటు వద్ద నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కురుమేడుగేట్‌గ్రామంలోని పద్మశాలి కాలనీలో కృష్ణానీళ్లు రాక వారం రోజులవుతున్నప్పటికీ కనీసం పట్టించుకోని నాధుడే కరవయ్యాడని పద్మశాలి కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.. నీటి సమస్య గురించి పలుమార్లు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, తహసీల్దార్‌కు, ఎవరికి చెప్పినా ఏమీ లాభం లేకపోయేసరికి, ఎవరు సమస్యను పరిష్కరించకపోవడంతో చేసేదేమీ లేక రోడ్డెకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్సై బి యాదయ్య సంబంధిత అధికారితో మాట్లాడి నీటి సమస్య లేకుండా చేస్తానని మహిళలకు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. వేసవికాలం రాకముందే తాగునీటి కష్టాలు ఇంతగా ఉన్నాయని, వేసవికాలం వచ్చేసరికి ఇంకెంత ఇబ్బందికి గురవుతామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాటర్ పైప్ లైన్ పనుల పరిశీలన

నవ తెలంగాణ- నకిరేకల్

పట్టణంలోని చీమల గడ్డ ఐదవ వార్డు లో సీసీ రోడ్డు బ్రేకింగ్ చేసి వేస్తున్న అమృత్ వాటర్ పైప్ లైన్ ను మంగళవారం మున్సిపల్ చైర్మన్ చౌగోనీ రజిత శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. ఆయన వెంట కౌన్సిలర్ వంటేపాక సోమలక్ష్మి వెంకన్న, నాయకులు ఒంటెపాక శ్రీకాంత్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్టార్ హాస్పిటల్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం పట్టణంలోని రైస్ మిల్క్ అసోసియేషన్ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ స్టార్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్పొరేట్ ఆస్పత్రి వారు మన వద్దకే వచ్చి క్యాన్సర్ మెదడు సంబంధిత గుండె సంబంధిత వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య పరీక్ష అనంతరం రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు నవీన్ కృష్ణ శ్రీనివాస్ రెడ్డి అనిత ప్రవీణ్ రామకృష్ణ ప్రసాద్‌లో న్యూరాలజీ కార్డియాలజీ ఇతర వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు.శ్రీనివాస్ ,కంచర్ల అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో భార్యను హతమార్చిన భర్త

- భర్త ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

కుటుంబ కలహాలతో భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన మండలంలోని పెద్ద గుమ్మడం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గుడిపల్లి ఎస్ఐ నరసింహులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన కుట్ర పెద్దయ్య, లక్ష్మమ్మ దంపతుల మధ్య కొంతకాలంగా మనస్పర్థలతో గొడవలు జరుగుతున్నాయి.అదే క్రమంలో సోమవారం రాత్రి ఇద్దరి మధ్య గొడవ జరిగింది.మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో కుమారుడు పవన్ లేచి చూడగా తండ్రి పెద్దయ్య ఇంటి బయట అపస్మారక స్థితిలో పడిఉండడాన్ని గమనించి,ఆ విషయం తల్లికి చెప్పడానికి వెళ్లేసరికి అప్పటికే ఆమె రక్తపు మడుగులో చనిపోయి ఉంది. కుమారుడు తండ్రిపై అనుమానంతో పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. సంఘటనా స్థలాన్ని నాంపల్లి సీఐ అనిల్ కుమార్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్థానికుల చొరవతో పెద్దయ్య ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు.ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.అతని సమాచారం పై కేసు ఆధారపడి ఉందని తెలిపారు.

వాసవి కపుల్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ వాసవి కపుల్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా తేలుకుంట్ల రాజు శోబా రాణి, ఉపాధ్యక్షులుగా కందగట్ల బాలాజీ శ్వేత, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకుళ వెంకన్న హైమావతి, కోశాధికారిగా బ్రహ్మదేవర వేణు స్వప్న ఎన్నికైనట్లు చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, జోన్ చైర్మన్ గుండా నరేందర్, మాజీ కార్యదర్శి, కోశాధికారులు వీరవెల్లి రఘునాథ్, బచ్చు శ్రీనివాస్, సభ్యులు ఉప్పల సంతోష్ కుమార్, పారేపల్లి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిజాయితీపరులకు ఓటు వేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 27న జరగనున్న నల్లగొండ,ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనిజాయితీపరులైన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని టాప్రా జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్చంద్ర అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గత ఎమ్మెల్సీగా పనిచేసిన అలుగుబెల్లి నర్సిరెడ్డి 30శాతంఫిట్మెంట్‌తో పీఆర్‌సీ సాధనలో కృషి చేశారని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికి పీఆర్‌సీ ప్రకారం 80శాతం వేతనాలు పెంచడానికి, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేయించారని, సమస్యల పరిష్కారానికి కృషిచేశారని తెలిపారు. 15 సంవత్సరాల నుంచి మధ్యతరగతి ఉద్యోగస్తులు ప్రభుత్వాల నుంచి రావాల్సిన బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, పీఆర్‌సీలు అందక, ఈహెచ్ఎస్ కార్డులు ద్వారా నగదు రహిత వైద్యంఅందడం లేదని, ఈ సమస్యలన్నింటిని శాసనమండలిలో ప్రశ్నించే ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డికి ఉపాధ్యాయులు ఓటు వేసి తిరిగి శాసనమండలికి పంపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పందిరి శ్యాంసుందర్, వాడపల్లి రమేష్, గర్భాసు సత్యనారాయణ, పులి కృష్ణమూర్తి, లెంకల మాధవరెడ్డి, పాషా, పాదూరి రమణరెడ్డి, సత్యనారాయణరావు ,తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ సరస్వతి' లో స్వపరిపాలన

నవతెలంగాణ -నకిరేకల్



పట్టణంలోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యా యులుగా, అధికారులుగా, రాజకీయ నాయకులుగా పలు హోదాలలో అభినయించి పలువురి ప్రశంసలు పొందారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రిగా ఏ.గౌతమి, నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్ మహా శ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా డి శర్వాణి, పాఠశాల కరస్పాండెంట్‌గా కే. సృజన పాత్రలు ధరించారు.అనంతరం ముగింపు సమావేశంలో విద్యార్థిని విద్యార్థులచే చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పాత్రలు ధరించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నరసయ్య, అడ్మినిస్ట్రేటర్స్ మారుపాక సురేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

డాక్టర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పేద ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. కొన్ని కేసుల విషయంలో రోగులు, వారి సహాయకులు డాక్టర్లను, సిబ్బందిని పరుష పదజాలంతో దూషించడం వంటి సంఘటనలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా కాకుండా డాక్టర్లను ఇబ్బంది పెట్టవద్దని ఆమె కోరారు .గతంతో పోలిస్తే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అనేక మార్పులు వచ్చాయన్నారు. మంగళవారం కలెక్టర్ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని మాత, శిశు సంరక్షణ విభాగం, ఇతర విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయన్నారు. అంతేకాక సమర్థవంతులైన డాక్టర్లు ఉన్నారని, 24 గంటలు కాకుండా 48 గంటలు నిరంతరం పనిచేసేందుకు ఇక్కడ డాక్టర్లు సంసిద్ధులుగా ఉన్నారని తెలిపారు. అంతేకాక ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారని, సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని, రేడియాలజిస్టును కూడా డిప్యూటేషన్ పై తీసుకున్నట్టు తెలిపారు. హైదరాబాద్ ,రంగారెడ్డి జిల్లాలో ఉన్నంత మంది సిబ్బంది ఇక్కడ నియమించడం జరిగిందని తెలిపారు. అపారమైన సేవలు అందిస్తున్న డాక్టర్లకు,సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు కొన్ని కేసుల విషయంలో డాక్టర్ల పట్ల దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు జరిగాయని, అవి దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిని సందర్శించినట్లు తెలిపారు. ఎవరూ చట్టాన్ని వారి చేతిలోకి తీసుకోవద్దని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జరుగుతున్న సంఘటనల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, విషయాన్ని అతి సూక్ష్మంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. గడచిన ఆరు నెలల నుండి ఆస్పత్రిలో చాలా మార్పులు వచ్చాయని, అందువల్ల ప్రజలు సంఘ వ్యతిరేక శక్తుల ప్రోత్సాహంతో ఎలాంటి దురుసు ప్రవర్తనకు పాల్పడకుండా, డాక్టర్లకు ,సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కొంతమంది కావాలని డాక్టర్లను, సిబ్బందిని వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా చేయవద్దని కోరారు. దేవరకొండలో సైతం ఇలాంటి సంఘటన జరిగిన సందర్భంగా కేసులు నమోదు చేయడం జరిగిందని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కావాలని రెచ్చగొట్టి దాడులు చేసే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం, అలాగే ప్రభుత్వ సంస్థల్లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనల ప్రకారం నడుచుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకే ప్రభుత్వాసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోగులతో వచ్చిన వారు కాకుండా బయట వ్యక్తులు ఒక గుంపుగా వచ్చి ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇకపై ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిఘాను తీవ్రతరం చేస్తామని ,ఎవరైనా డాక్టర్లు, సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.వారి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాత్రు నాయక్, సూపరింటెండెంట్ అరుణశ్రీ ,డాక్టర్లు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన అమిత్ రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల మరణించగా వారి కుటుంబాలకు మంగళవారం గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. రూపని అండాలుకు పది వేలు, గుంటోజు పద్మకు పది వేలు, సుంకరి రాములమ్మకు పదివేలు, సుంకరి అలివేలుకు పది వేలు, దోటి మల్లమ్మకు పది వేలు ,బిస్మిల్లా బి లకు పదివేల చొప్పున ఆర్థిక సాయం చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి ,మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి ,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సూర్యాపేట
బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | www.navatelangana.com

సీనియర్ న్యాయవాది జటంగి మృతి బాధాకరం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి




నవతెలంగాణ-చివ్వెంల

వట్టి ఖమ్మం పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది జటంగి వెంకటేశ్వర్లు యాదవ్ మరణం బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో సోమవారం హైదరాబాద్‌లో మరణించిన జటంగి వెంకటేశ్వర్లు మృతదేహాన్ని తన స్వగ్రామం వట్టి ఖమ్మంపహాడ్‌లో సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత 20 సంవత్సరాలుగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. న్యాయవాద వృత్తిలో ఉండి పేద ప్రజలకు కోర్టు కేసులలో ఎంతో సహాయపడేవారని అన్నారు. గ్రామ సర్పంచ్ గా పనిచేసి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న , వీరబోయిన రవి పాల్గొన్నారు.

హనుమంతును పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



గుంపుల తిరుమలగిరి గ్రామానికి చెందిన మోతె హనుమంతు ఇటీవల ఆకతాయి చేతిలో గాయపడి స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం విషయం తెలుసుకున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆయన్ని పరామర్శించారు. ప్రస్తుతం అయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే వెంటనే హనుమంతును హైదరాబాద్ తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ వైద్యులతో సైతం వెంటనే ఫోన్‌లో హనుమంతుకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మాట్లాడారు.

అరకొరగా.. రైతుభరోసా



ఇప్పటి వరకు వచ్చింది మూడింట ఒకవంతు మాత్రమే
మిగతా రెండొంతులు భరోసాపై అనుమానమే !

నవతెలంగాణ-మునగాల

రైతు భరోసా పంపిణీ నత్తనడకన కొనసాగుతోందని రైతులు వాపోతున్నారు. పథకం ప్రారంభించి నెల రోజులు కావస్తుంది. ప్రభుత్వం ఇప్పటి వరకు మూడెకరాల రైతులకు మాత్రమే ఖాతాల్లో డబ్బును జమ చేసింది. ప్రభుత్వం సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరానికి రైతు భరోసాను అందిస్తామని ప్రకటించింది. దీంతో రైతాంగం రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారు. గత నెల రోజుల నుంచి కూడా కేవలం మూడెకరాల వరకే రైతు భరోసా అందటంతో భరోసా అమలుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పంపిణీలో తీవ్రజాప్యం చోటు చేసుకోవడంతో రైతులు అసంతృప్తితో వున్నారు. అసలు తమదాకా రైతు భరోసా వస్తుందా లేదా అనే అనుమానాలు రైతులను వెంటాడుతోంది.

మండలంలోని 11రెవెన్యూ గ్రామాల పరధిలో 31264.06 ఎకరాల సాగు భూమి వుంది. 13008 మంది రైతుల వున్నారు. పెట్టుబడి సహాయం కింద వీరి ఖాతాల్లో 18కోట్ల 11లక్షల 36వేల 972 రూపాయలు జమ కావాల్సివుంది. అయితే ఇప్పటి వరకు మూడెకరాల భూమి కలిగిన 7060 మంది రైతులకు రైతు భరోసా అందినట్లు వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. వీరి ఖాతాల్లో 6 కోట్ల 35లక్షల 57వేల 757రూపాయలు జమ అయినట్లు తెల్సింది. ఇంకా నాలుగు ఎకరాల నుంచి అంతకు పైగా భూములున్న 5,948 మంది రైతులకు11కోట్ల 75లక్షల 79వేల 215 రూపాయల రైతు భరోసా అందవల్సి వుంది. మండలంలో ఇప్పటి వరకు 7వేల మంది రైతులకు 6కోట్ల పైగా రైతు భరోసా అందగా, ఇంకా రైతు భరోసా అందవల్సింది సగాని కంటే వెయ్యి మంది తక్కువగా వున్నా అందవల్సింది మాత్రం 12కోట్ల రూపాయల వర కు రైతు ఖాతాల్లో జమ కావాల్సి వుంది.మండలంలో మొత్తం18 కో ట్ల 11లక్షలకు గాను ఇప్పటికీ 6కో ట్ల 35లక్షల నిధులు మాత్రమే వి డుదల అయ్యాయి.

గ్రామాల వారిగా రైతు భరోసా అందిన రైతుల వివరాలను పరిశీలిస్తే ఆకుపాముల రెవెన్యూలో 1639 మంది రైతులున్నారు. వీరికి 2కోట్ల 20లక్షల 90వేల 754 రూపాయలు రైతు భరోసా అందవల్సి వుంది. అయితే ఇప్పటి వరకు మూడె కరాలు భూమి కలిగిన 896 మంది రైతుల ఖాతాల్లో 68లక్షల 76 వేల 031రూపాయలు జమ చేశారు. ఇంకా బరాఖత్ గూడెంలో 1051 మంది రైతులకు 1కోటి 32 లక్షల13వేల 584 గాను 628మం ది రైతుల ఖాతాల్లో 43లక్షల 33 వేల 274 రూపాయలు జమ అయ్యాయి. గణపవరంలో మొత్తం 463మంది రైతులకు 58లక్షల 78 వేల 399రూపాయల కు గా ను.ఇప్పటి వరకు 257మంది రై తుల ఖాతాల్లో 18లక్షల 20వేల 331రూపాయలు జమఅయ్యాయి. కలకోవలో మొత్తం 770మంది రైతులకు 1కోటి 02లక్షల 53 వేల 403గాను. ఇప్పటి వరకు 453 రైతుల ఖాతాల్లో 38లక్షల 63వేల 357 జమ అయ్యాయి. క్మిరేణిలో మొత్తం 821 మంది రైతులకు 1కోటి 11లక్షల 22వేల 851 ల గాను మూడెకరాల భూమి కలిగిన 463 మంది రైతుల ఖాతాల్లో 34లక్షల 67వేల 264 రూపాయలు జమ చేశారు. ము నగాలలో 2958మంది రైతుల ఖా తాల్లో 4కోట్ల 55లక్షల 94వేల 062 రూపాయలకు గాను ఇప్పటికి 773 మంది రైతుల ఖాతాల్లో 63లక్షల 76వేల 024 రూపాయలు జమ అయ్యాయి. నేలమర్రిలో మొత్తం 734 మంది రైతులకు 67 లక్షల18 వేల 037 రూపాయలకు గాను. ఇప్పటి వరకు 516 రైతుల ఖాతాల్లో 61లక్షల 90వేల 639 జమ అయ్యాయి. ఎస్ఎం. పేట. రెవిన్యూలో 1442 రైతులకు 1కోటి 86లక్షల 73వేల875 రూపాయలకు గాను ఇప్పటి వరకు 266 మంది రైతుల ఖాతాల్లో 20లక్షల 28 వేల 793 రూపాయలు జమ చేశారు. పైలెట్ గ్రామంగా ఎంపికైన తాడువాయిలో మొత్తం 1092 మంది రైతులకు గాను 1కోటి 59 లక్షల 87వేల 350గాను ఇప్పటి వరకు 1037 రైతుల ఖాతాల్లో 1 కోటి 55 లక్షల 21వేల 422 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. మాధవరంలో 1545 మంది రైతులకు 2కోట్ల 26లక్షల 43వేల 477రూపాయలకు గాను ఇప్పటి వరకు 20లక్షల 34 వేల 082 రూపాయలు జమ చేశారు. రేపాల రెవెన్యూలో 1252 మంది రైతుల ఖాతాల్లో 1కోటి 10లక్షల 46వేల 540జమ కావాల్సి వుండగా ఇప్పటి వరకు మూడెకరాల భూమి కలిగిన 711మంది రైతుల ఖాతాల్లో 89లక్షల 61వేల 180 రూపాయలు జమ చేశారు.

త్వరితగతిన అందించాలి: వల్లపురెడ్డి రామిరెడ్డి (సింగిల్ విండో చైర్మెన్ ఆకుపాముల)



ప్రభుత్వం త్వరితగతిన రైతులకు రైతు భరోసా అందించాలని ఆకు పాముల సింగిల్ విండో చైర్మన్ వ ల్లపురెడ్డి రామిరెడ్డి అన్నారు.రైతు లకు పెట్టుబడి సహాయం అందిం చటంలో తీవ్ర జాప్యం జరుగు తుందన్నారు.మూడెకరాల భూ మికి రైతు భరోసా వేసేందుకు నెల రోజుల సమయం పట్టడం శోచనీ యమన్నారు.కాలయాపన చేయ కుండా పెట్టుబడి సహాయం అం దించాలని సూచించారు.

మార్చి31 వరకు సమయం వుంది: బుంగా రాజు (ఏఓ మునగాల)



ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతు భరోసా అందించేందుకు వచ్చే నెల 31వరకు సమయం వుందని మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు తెలిపారు. ఇప్పటి వరకు 3ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు డబ్బులు జమ అయ్యాయని చెప్పారు. 7,060 మంది రైతుల ఖాతాల్లో 6కోట్ల 35 లక్షల 57వేల 757రూపాయలు జమ అయ్యాయని తెలిపారు.

సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి**



నవతెలంగాణ-అర్వపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సన్నారకం వరిధాన్యానికి బోనస్ రూ.500 హామీ నెలలు గడుస్తున్నా అమలు కావడం లేదని, ప్రభుత్వం వెంటనే సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు బోనస్ కింద ఇంకా 90శాతానికి పైగా రైతాంగానికి చెల్లించాలని అన్నారు. బోనస్ పేరిట బోగస్ మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రైతాంగానికి రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ అందలేదని ఆరోపించారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. 14 నెలల పాలనలో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ప్రభుత్వం వెంటనే సన్న రకం ధాన్యానికి వెంటనే బోనస్ చెల్లించాలని లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పూలుసు సత్యం, జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి, నాగారం మండల కార్యదర్శులు వజ్జ శ్రీనివాస్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, దేవరకొండ యాదగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై ఆదరణ పెరుగుతోంది

- **ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



నవతెలంగాణ-చిలుకూరు

కోదాడ నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బేతవోలు గ్రామం నుండి ఆయా పార్టీల నుండి సుమారుగా 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆమె వారికి పార్టీ కండువాలు కప్పి మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకి ఏం జరిగినా ఆదుకునేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. రానున్న రోజులలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇస్తామన్నారు. అనేక హామీలు అమలు చేస్తున్నామని, అందువల్లనే కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వనపర్తి రామారావు బేతవోల్ సహకార సంఘం అధ్యక్షులు బజ్జూరి రవీందర్ రెడ్డి రెమిడీయాల ఆనందరావు బజ్జూరి భాస్కర్ రెడ్డి బిట్టు అజ్జి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-చిలుకూరు



విద్యార్థులు స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆలోచన ఫౌండేషన్ చైర్మెన్ మొలుగూరి నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని ఆచర్లగూడెం గ్రామంలో పదో తరగతి విద్యార్థులకు ఆలోచన ఫౌండేషన్ తరపున రూ.6 వేలతో స్టడీ మెటీరియల్ అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇక ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.రామిరెడ్డి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి పాఠశాల కమిటీ చైర్మన్ మైలార్శెట్టి నాగమణి గ్రామ పెద్దలు రిటైర్డ్ ట్రెజర్ ఆఫీసర్ మైలార్శెట్టి పెద్ద ఎలమందయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు బొల్లేపల్లి రామయ్య చింత రెడ్డి అనిత గట్టు వీరయ్య దుస్సా వెంకటరమణ నరసయ్య సిపిఎం కార్యదర్శి గట్టు లింగయ్య బొడ్డుపల్లి పుల్లయ్య పేరబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో స్వపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థిని,విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా, కలెక్టర్గా, డీఈవోగా ఉన్నతాధికారుల పాత్రలతో పాటు ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా వివిధ పాత్రలను పోషించి అలరించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుంభం ప్రభాకర్ ఉపాధ్యాయులు కే. నరసయ్య, ఉపేందర్, సబియా సుల్తానా, కృష్ణయ్య, కొండ వెంకన్న, సిహెచ్ మురళీకృష్ణ, కే రవీందర్, మాధవి, రెహనా బేగం, కే సీనయ్య సిహెచ్ శ్రీనివాస్, పిడి దాసయ్య, రామాంజనేయులు, మెహబూబలి, లలిత కుమారి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ పట్టణంలోని కట్ట కొమ్ము గూడెం బైపాస్ రోడ్డులో మార్చి 2 నుండి 7 వరకు నిర్వహించే కేపీఎల్ సీజన్-2 కోదాడ బైపాస్ టీం-2 ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ పట్టణంలో క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను వారు విడుదల చేసి మాట్లాడారు. టోర్నమెంట్ టెన్నిస్ బాల్‌తో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్‌కు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి క్రీడాకారుల జట్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్రీడా ప్రారంభకులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రంగిశెట్టి వెంకటప్పయ్య రూ.50116, ద్వితీయ బహుమతి కత్రం శ్రీకాంత్ రెడ్డి రూ.30,116, తృతీయ బహుమతి షేక్ మస్తాన్ రూ.20,116, నాల్గవ బహుమతి రూ.10,116 రాజస్థాన్ మిత్రబృందం అందజేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 8790515905, 9705218623, 8074243294 నంబర్‌లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఎస్.కె అలీమ్, లగాన్ టీం కెప్టెన్ దస్తగిరి, సీనియర్ క్రీడాకారులు నాని, లాజర్, నిస్సార్, కోటా సతీష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ల పరిశీలన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రశాంతంగా జరుగు నిమిత్తం హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ లను హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు పరిశీలించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలోని పట్టణంలోని జెడ్పి హెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ నందు 185 మంది, గరిడేపల్లి గ్రామంలోని ఎంపీ పీ ఎస్ స్కూల్ సెంటర్ నందు 94 మంది, నేరేడుచర్ల జెడ్పి హెచ్ఎస్ హైట్కు సల్ నందు 95 మంది, పాలకవీడు జెడ్పి హెచ్ఎస్ హైస్కూల్ నందు 22 మంది మరియు మట్టంపల్లి ఎంఆర్సి బిల్డింగ్ మీటింగ్ హాల్ నందు 34 మంది ఓటర్లు (మొత్తం 430 మంది) తమ ఓటు హక్కును కలిగి ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక్కో పోలింగ్ సెంటర్ నందు 6 గురు పోలీస్ సిబ్బందితో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు పటిష్ట బందోబస్తు

- **ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



నవతెలంగాణ-సూర్యాపేట

రేపు (ఈ నెల 27న) జరగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఐపిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సామాగ్రికి రక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి అధికారులకు సూచించారు. ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడం పోలీసు ప్రాథమిక విధి అని పేర్కొన్నారు.మార్గం లో అన్ని స్థితిగతులు పరిశీలించాలని, ఇబ్బందులు వస్తే అధికారులకు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచార ఇవ్వాలని కోరారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు క్యూ లైనులో ఉండాలని పేర్కొన్నారు. పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్ లోకి వెళ్ళవద్దని సూచించారు. ఇతరులను పోలింగ్ బూత్ లోకి అనుమతించవద్దని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 23 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందనీ తెలిపారు. దీనికి సంభందించి 300 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుందని తెలిపారు . 7 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని 23 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారని తెలిపారు. సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని ఎస్పి కోరారు. ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని, క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలని పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దని, బయట ప్రచారం చేయవద్దని, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదనిదిగ్రహించాలని వివరించారు.163 బి.ఎన్. యస్.యస్ సెక్షన్ (144సెక్షన్) అమలులో వున్నదని తెలిపారు. పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలని కోరారు.

ఆరోగ్యశ్రీతో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్యం



- **యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్.నివాళిక**

నవతెలంగాణ-సూర్యాపేట

అత్యాధునిక రేడియేషన్ అంకాలజీ విభాగంలో భారత దేశంలో కెల్లా మొట్ట మొదటి సమర్థవంతమైన ఆధునిక చికిత్సతో క్యాన్సర్ రోగుల జీవితాల్లో వెలుగును నింపినట్లు హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్.నివాళిక అన్నారు. మలక్‌పేట యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలు క్రితం చికిత్స పొంది ఎంతో హాయిగా జీవిస్తున్న పాతరోగులతో కలిసి మంగళవారం స్థానిక జాజు హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో క్యాన్సర్ వస్తే ఇక జీవితం ముగిసినట్లేనని అనుకునేవారని పేర్కొన్నారు. అంతేకాకుండా చికిత్స కోసం అంత డబ్బు లేదని భయపడి ఆసుపత్రికి వచ్చేవారు కాదన్నారు.ఇప్పుడు నిరుపేదలకు కూడా ఆరోగ్యశ్రీతో ఎమ్మార్ లినాక్ వంటి అనేక అత్యాధునిక రేడియేషన్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2018 నుండి 2022 మధ్యకాలంలో ఐదుగురు మహిళలు వివిధ రకాల కారణాలతో ఆసుపత్రిలో జాయిన్ అయ్యారన్నారు. పరీక్షల అనంతరం రోగ నిర్ధారణ కావడంతో అత్యాధునిక చికిత్స అందించడంతో రోగం నుండి కోలుకొని వారి పనులు వారు చేసుకుంటున్నారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు డబ్బు ఉన్న వారికే కాకుండా నిరుపేదలకు కూడా ఆరోగ్యశ్రీతో అత్యాధునిక చికిత్స అందజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, పిఈటి సిటీ స్కాన్, బయాప్సీ లాంటి విధానాల్లో సమగ్రంగా వాళ్లకు పరీక్షలు జరిపి పరిస్థితి అంచనా వేశాక,రోగం నిర్ధారణ అయ్యాక చికిత్స ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రోగులకు ఐదు నుండి ఆరు వారాల అదునాతన రేడియేషన్ థెరపీ,వారానికి ఒకసారి కీమోథెరపీ,మూడు వారాల బ్రాకి థెరపీలతో కూడిన ప్రత్యేక చికిత్స అందజేస్తామన్నారు. తొలి దశల్లో ఆసుపత్రిలో జాయిన్ అయితే తొందరగా రోగం నుండి కోలుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కే శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ చిదుర, పిఆర్ఓ వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ఆలయాలు ముస్తాబు

నవ తెలంగాణ-గరిడేపల్లి



మండలంలో శివరాత్రి పండుగ కోసం శివాలయాలు ముస్తాబయ్యాయి. మండలంలోని గరిడేపల్లి పొనుగోడు కీతవారి గూడెం గ్రామాల్లో ఉన్న శివాలయాలని శివరాత్రి జాతర ముస్తాబయ్యాయి. వీటిలో పొనుగోడు గ్రామంలో ఉన్న త్రిలింగేశ్వర దేవాలయం చారిత్రాత్మకంగా గుర్తింపు పొంది ఉంది. ఈ దేవాలయాన్ని కాకతీయ కాలంలో నిర్మించారు. సూర్యాపేట మండలం పిల్లలమర్రి, పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం, నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయాలతో పాటు పొనుగోడు లోని త్రిలింగేశ్వర దేవాలయాన్ని కాకతీయ రాజులు నిర్మించినట్లుగా ఆనవాళ్లు ఉన్నాయి. దీంతో చారిత్రాత్మకంగా గుర్తింపు ఉన్న ఈ దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఎక్కడా లేని విధంగా ఈ దేవాలయంలో మూడు శివలింగాలు ఉంటాయి. ఈ మూడు శివ లింగాల మధ్యలో మంటపం ఉంటుంది. చారిత్రాత్మకమైన ఈ దేవాలయంలో ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ ప్రాంత ప్రజలు పురాతనమైన ఈ దేవాలయాన్ని ఎంతో పవిత్రమైన దేవాలయంగా పరిగణిస్తారు. దీంతోపాటు కీతావారిగూడెం, గరిడేపల్లి లో నిర్మించిన శివాలయాల్లో కూడా శివరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. శివరాత్రి సందర్భంగా వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శివరాత్రి పర్వదినం రోజు రాత్రి శివుని కళ్యాణాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో జ్వాలాతోరణం లాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతారు. ప్రజలు పెద్ద ఎత్తున పూజలలో పాల్గొంటారు. పొనుగోడు త్రిలింగేశ్వర దేవాలయంలో, కీతవారిగూడెం శివాలయంలో మంగళవారం ప్రత్యేకంగా హోమాలు నిర్వహించారు. దేవాలయంలోఈ మూడు దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులను దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



'పట్టుదలతో చదివి ఆదర్శంగా నిలవాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

పట్టుదలతో చదివి ఆదర్శంగా నిలవాలని ప్రిన్సిపల్ బత్తిని నాగేష్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి అన్ని విషయాల పట్ల పట్టు సాధించాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య బోధన కృష్ణవేణి హైస్కూల్‌లో అందుతుందని తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు నరసయ్య మాట్లాడుతూ పాఠశాల దశను ముగించుకొని పై చదువులకు వెళ్తున్న విద్యార్థులకు జీవితంలో విజయం సాధించాలంటే నిజాయితీతో కష్టపడాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా వాటిని అధిగమించాలని తద్వారా విజయానికి చేరువవుతామని తెలిపారు.అనంతరం 9 మరియు 10వ తరగతి విద్యార్థుల విద్యార్థులు పాఠశాలలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, సలీం పాషా, యాదగిరి, అరుణ, సౌమ్య, అమూల్య, పీటర్, పాషా పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మద్దిరాల



మండలంలోని ముకుందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఒకరోజు వివిద పాత్రలను పోషించారు. ముఖ్యమంత్రిగా ఆర్ సాయి గణేష్, విద్యా శాఖ మంత్రిగా ఏ విగ్నేశ్, కలెక్టర్‌గా ఆర్ జయవర్ధన్ ,జిల్లా విద్యా శాఖా ధికారిగా ఎం చరణ్ మండల విద్యా శాఖాదికారిగా ఎన్. మనోజ్, ప్రధానోపాధ్యాయురాలుగా ఉజ్ మా సఫా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌గా ఆర్. శ్రావ్య వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం. రోచిష్ణు కుమార్, ఉపాధ్యాయులు ఉప్పు కృష్ణయ్య, రేపాక లింగయ్య,బైరు తిరుమలేష్, కొరివి మధు, మహ్మద్ అలీం, అలకుంట్ల విజయ్, టి శ్రీనివాస్ రెడ్డి, బుస్సా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న నర్సరీలను ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో సరోజ కోరారు. మంగళవారం గరిడేపల్లి లో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నర్సరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నర్సరీలలో ప్రజలకు అవసరమైన మొక్కలను ఇప్పటినుండే పెంచుతున్నట్లు తెలిపారు. నర్సరీలను ఉపాధి సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొక్కలను పెంచాలన్నారు. ఎప్పటికప్పుడు కలుపులు తీస్తూ నీటిని అందించాలన్నారు. నర్సరీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గరిడేపల్లి గ్రామపంచాయతీ నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఏపీవో సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, వాచర్ కానుగు పద్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | www.navatelangana.com

పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బొమ్మలరామారం గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి కే.పద్మజ విధులకు గైర్హాజరు కావడం, డీఎస్ఆర్‌ను బిల్‌కలెక్టర్ ద్వారా అప్‌లోడ్ చేయించడం, తప్పుడు ఆన్‌లైన్ రసీదులు నమోదు చేసినందుకు సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాగా ఈనెల 20వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి బొమ్మలరామారం గ్రామపంచాయతీని సందర్శించినప్పుడు ఉదయం 11.43 నిమిషాలకు హాజరు కావడం, డీఎస్ఆర్ నో బిల్ కలెక్టర్ ద్వారా అప్లోడ్ చేయడం, ఆమె 2024-25 కు ఆర్థిక సంవత్సరానికి సంబంధించి యజమానులకు డిమాండ్ నోటీస్ జారీ చేయకపోవడం, తప్పుడు పన్ను రసీదులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, గ్రామపంచాయతీలో శానిటేషన్ నిర్వహణ సరిగా లేకపోవడం, బిల్డింగ్ అనుమతులు నియమ ఇబ్బందులకు విరుద్ధంగా జారీ చేయడం గ్రామపంచాయతీ విధులను సక్రమంగా నిర్వహించకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల జిల్లా పంచాయతీ అధికారకు నివేదిక సమర్పించగా, కలెక్టర్ పంచాయతీ కార్యదర్శిని మంగళవారం సస్పెండ్ చేశారు.

సీపీఐ(ఎం) చేరికలు

నవతెలంగాణ-వలిగొండ

మండలపరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సంఘ పాక భిక్షపతికి మంగళవారం శివ గణేష్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పార్టీ విస్తృతసాయి సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన వెంట మరికొంతమంది చేరారు.



సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం

- నయా ఫాసిజం వైపు బీజేపీ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి,వలిగొండ

సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని, పెట్టుబడిదారీ విధానానికి విసిగిపోయి ప్రపంచ ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశం మాటూరి బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానంతో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు. ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇటీవల అమెరికాలో నూతనంగా ఏర్పడిన ట్రంప్ ప్రభుత్వం భారతీయులను దేశం నుంచి గెంటి వేస్తుంటే భారత ప్రధాని నరేంద్రమోడీ వారితో సాన్నిహిత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంటున్నామని మరొక వైపు చెప్పుండడం ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.ఇటీవలకాలంలో శ్రీలంకలో పెట్టుబడుదారి దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసి కమ్యూనిస్టుల పాలనను కోరుకున్నారని, అందులో భాగంగానే శ్రీలంక అధ్యక్షునిగా కమ్యూనిస్టు నాయకుడు దేశ అధ్యక్షుడు అయ్యారని గుర్తు చేశారు.దేశంలో కూడా



రాబోయే కాలంలో దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ నయా ఫాసిజం, పెట్టుబడుదారి విధానానికి కొమ్ముగాసే నాయకులపై ప్రజలు విసిగిపోయి కమ్యూనిస్టుల పాలన కోరుకోవడం జరుగుతుందని తెలిపారు.సమాజంలో దోపిడీ, దౌర్జన్యాలకు, పీడనలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకై సాంఘిక అణిచివేతకు గురయ్యే ప్రజల తరఫున కమ్యూనిస్టులు పోరాడుతు న్నారన్నారు.సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయడంలో నిర్లక్ష్యం చేస్తూ కాలయాపనం చేస్తుండడం సరికాదన్నారు. చేయాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో అనేక ప్రజాసమస్యలు పేరుకుపో యాయన్నారు.వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం) అన్ని గ్రామాల్లో సర్పంచ్,ఎంపీటీసీలుగా పోటీ చేయాలని, ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాడే పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మార్చి నెలలో జిల్లావ్యాప్తంగా పోరుయాత్ర నిర్వహించబోతున్నామన్నారు. గ్రామాల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై కరపత్రాలు ముద్రించి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆందోళనలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని, సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,దాసరి పాండు, బూర్గు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి, వలిగొండ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, బొడ్డుపల్లి వెంకటేశం,దయ్యాల నర్సింహ,మాయ కృష్ణ, బొలగాని జయరాములు,కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేశం, గుండు వెంకటనర్సు, కోట రామచంద్రారెడ్డి, వనం ఉపేందర్, వలిగొండ మండల నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మెరుగు వెంకటేశం,దుబ్బ లింగం, కవిడే సురేష్, గర్దాసు నరసింహ, కళ్లెం సుదర్శన్‌రెడ్డి, బూడిద మనమ్మ, వేముల నాగరాజు పాల్గొన్నారు.

రంజాన్ పండుగకు మౌలిక వస్తువులు కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమ వుతున్నందున మౌలిక వసతులు కల్పిస్తున్నామని కలెక్టరు హనుమంతరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీమీటింగ్ హాలులో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శాంతిసంఘ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రరంజాన్ మాసం సందర్భంగా సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు. రంజాన్ మాసంలో కరెంట్, మంచినీరు వంటి సౌకర్యాలు అందిస్తున్నట్టు తెలిపారు.మసీదుల వద్ద పటిష్టమైన పారిశుధ్యచర్యలు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్థనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. వార్డులలో మంచినీరు సమయానికి వచ్చేలా చూడాలన్నారు. మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్‌మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున నిబంధనలు దృష్టిలో పెట్టుకొని జరుపుకోవాలన్నారు. మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు.డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామని, రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుం దన్నారు.సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని, మొదటి, చివరి శుక్రవారాల్లో మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, ఏసీపీ రాహుల్‌రెడ్డి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మతపెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమం

నవతెలంగాణ-వలిగొండ

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం,స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటలు ఉధృతం చేస్తామని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంతో పాటు వలిగొండ టౌన్, మార్కెట్ అవును చర్చి కాలనీ నాగారం గ్రామంలో ఎన్‌పీఆర్డీ మ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరాటాలు చేస్తుందన్నారు.పార్లమెంట్ వేదికగా వికలాంగుల సమస్యలను చర్చించి అనేక సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేసిందని పేర్కొన్నారు.పెన్షన్ పెంపుతో పాటు స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బడ్జెట్‌లో నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని,బడ్జెట్‌ను సవరించి 5 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ పరిశ్రమలలో వికలాంగులకు 5శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ పీఆర్డీ వలిగొండ మండల అధ్యక్షురాలు బర్ల పార్వతి, నాగారం గ్రామ అధ్యక్షులు గోల శ్రీను, నక్క వేణు, జుట్టు యాదగిరి,కర్రి శ్రీహరి, ముత్యాల కిష్టమ్మ, కర్రి లక్ష్మమ్మ, మార్కెట్ చర్చి కాలనీ అధ్యక్షురాలు ఎదురుగట్ల కొమరమ్మ, కార్యదర్శి ఎదురుగట్ల రవి, ఎదురుగట్ల సురబిందో ,ఎదురుగట్ల అంజప్ప తదితరులు పాల్గొన్నారు.



లింగ బసవేశ్వరస్వామి ఆలయంలో చింతల ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

బీబీనగర్ మండలం పడమటి సోమవారం గ్రామంలోని లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజారులు వారికి స్వామివారి ఆశీర్వాదం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 25 ఏండ్ల నుండి ప్రతి సంవత్సరం లింగ బసవేశ్వరస్వామి దర్శనం చేసుకుంటాంమన్నారు.12 ఏండ్ల కింద ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో రూ.27 లక్షలు ఈ ఆలయానికి తీసుకొచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ దేవాలయ చైర్మెన్ సంధిగారి బస్వయ్య, ధర్మకర్తలు ఆలేటి బలరాంరావు,ఆల్వ గోపాల్ రెడ్డి, వంటల శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేష్, కొమ్మగోని భాస్కర్‌గౌడ్,గోరుకంటి సుజాత, కొలను దేవేందర్‌రెడ్డి, పంజల రామాంజనేయులు గౌడ్,పంజాల సురేష్‌గౌడ్,యాదగిరిగుట్ట మాజీ ధర్మకర్త గుంటిమీది భాగ్యమ్మ దయాకర్, బీఆర్‌శ్రీస్ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వల్లపు విజయ్,మోతే మనోహర్, నాగారం నరేష్ పాల్గొన్నారు.



మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో బొంత శ్రీశైలం వ్యవసాయ క్షేత్రం వద్ద సోమవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో గడ్డి తగుల బడడంతో పాటు ఎకరాల కొద్ది మంటలు ఒక్కసారిగా విస్తరించడంతో గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో రామన్నపేట అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఫైరింజన్‌తో సంఘటనాస్థలానికి చేరుకొని మంటలు విస్తరించకుండా సిబ్బంది ఆర్పివేయడంతో చుట్టుపక్కల రైతులందరూ ఊపిరి పీల్చుకున్నారు. భారీ నష్టం జరగకుండా నిలువరించారు. పశుగ్రాసం పూర్తిగా కాలిబూడిదైంది.



శ్రీ మత్స్యగిరి గుట్టపైకి ఘాట్‌రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయం అరూరు నుండి గుట్టపైకి 3 వ ఘాట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో రూ.26 లక్షలు మంజూరు చేశారు. నిధులు మంజూరు చేయడంతో అరూర్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్‌రెడ్డి, బండారు నర్సింహారెడ్డి, జినుకల దానయ్య, చిలకమర్రి కనకాచారి, బండి రవికుమార్, ఆవుల స్వామి, కళ్లెం బాలశంకర్, ఆవుల సత్యనారాయణ, ఓరుగంటి స్వామి, సుంకి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రైతు సంఘం జిల్లాస్థాయి మూడో మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి తెడ్డు ఆంజనేయులు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా కల్పించాలని రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.మండలంలోని కొల్లూరు గ్రామంలో బిడ్జి నిర్మించాలని, రైతులకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.మార్చి 1వ తేదీన ధర్మారెడ్డిగూడెంలో జరుగు రైతు సమావేశం విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి,తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పోతుప్రవీణ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చౌడబోయిన పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని చాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు కలెక్టర్‌గా భరత్‌రాజ్, డీఈఓగా ఎస్.అనుష్క, జెడ్పీ చైర్మెన్‌గా పి.సాయిచరణ్, ప్రధానోపాధ్యాయులుగా ఎస్.పల్లవి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటిపన్నులు సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం అభివృద్ధిలో భాగంగా వివిధ వార్డుల ప్రజలు ఇంటి పనులు సకాలంలో చెల్లించి, పట్టణాభివృద్ధికి సహకారం అందించాలని, ఆలేరు పురపాలక కమిషనర్ బి.శ్రీనివాస్ పట్టణ ప్రజలను కోరారు.ఆలేరు మున్సిపాలిటీలో ఇంటిపన్నుల వసూల్లో భాగంగా మెయిన్‌రోడ్డులో పన్నుల వసూళ్ల పర్యవేక్షణలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు , బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-మోట కొండూరు

మండలంలోని సెయింట్ పీటర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా ఎదుల్ల విష్ణువర్ధన్‌రెడ్డి,డీఈఓగా కొల్లూరి అరుణ్‌కుమార్, ఎంఈఓగా మారబోయిన ప్రత్యూష, ప్రధానోపాధ్యాయురాలిగా దుస్స హవీశ వ్యవహరించారు.అనంతరం బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యారులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని తెలిపారు.

జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తరచుగా జరిగే విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ కోరారు.మంగళవారం చౌటుప్పల్ సర్కిల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌మోహన్‌కు ప్రమాదాలను నివారించాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ ఎక్స్ రోడ్డు తంగడపల్లి చౌరస్తా చౌటుప్పల్ బస్టాండ్ సర్కిల్‌లో ఇరువైపులా ట్రాఫిక్ కానిస్టేబుళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.వలిగొండ ఎక్స్‌రోడ్డు తంగడపల్లి చౌరస్తా ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లఓ జీబ్రాలైన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.రెండు రాష్ట్రాలకు అనుసంధానమైన విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఇరువైపులా ఫ్లైఓవర్ పనులు జరుగుతుండడంతో దుమ్ముధూళితో మరింత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం, నాయకులు రత్నం శ్రీకాంత్,పల్లె శివకుమార్,నేరడి మహేష్,ఖాశీం ఉన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతచదువులు అభ్యసించాలి

- శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మెన్ బండారు మయూర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత చదువులు అభ్యసించాలని శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మెన్ బండారు మయూర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణకేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించిన శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థుల మ్యూజికల్ ఎక్సపీ(గెట్ టు గెదర్)ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన్ను కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చెన్నగాని అంజనేయులు, అధ్యాపకులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం మయూర్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు ముందుండాలని తెలిపారు.తల్లిదండ్రులు, గురువులకు మంచి ఎరు తేవాలన్నారు.యువత చెడుమార్గాల్లో వెళ్లవద్దన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని, భావితరాలకు అందించాలని తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువుర్ని అలరించాయి. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ మారగోని దయాకర్‌గౌడ్, స్కూల్ ప్రిన్సిపాల్ కోడెలఅంజనేయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాటతప్పిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఎన్నికలకు ముందు ఫ్రీగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎల్ఆర్ఎస్‌పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేస్తామని ప్రకటించి, ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తాననడం మాట తప్పడమేనని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులు కూడా వేశారన్నారు. రోజు కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వాలు ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకుంటూ ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజల చేతిలో రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.



స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మోటకొండూరు

తమతో పాటు కలిసి చదువుకున్న చిన్న నాటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు.గత నెలలో అనారోగ్యంతో మృతి చెందిన భావండ్లపల్లి రాజు మృతి చెందాడు.కాగా మంగళవారం మునిగిపోయిన కుటుంబానికి ఎస్సెస్సీ2001 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు రూ.40వేల ఆర్థికసాయం అందజేసి బాసటగా నిలిచారు.రాజు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సురపంగ శ్రీనివాస్, వంగాల మల్లేష్, బొట్ల నరేష్, రేగు ఉపేందర్, బాల్ద రాజు, వంగాల నాగరాజు, పల్లె మహేందర్, రేగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మతాలను అడ్డు పెట్టుకొని రాజకీయం చేయొద్దు

- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర
- బండి సంజయ్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొలేక మతాలను అడ్డు పెట్టుకొని రాజకీయం చేయడం బండి సంజయ్‌కి పరిపాటిగా మారిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర ఆరోపించారు. మంగళవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డితో కలిసి బండి సంజయ్‌పై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరికి జాతీయ స్థాయిలో దేశాల మధ్య సత్సంబంధాలను కొనసాగించే క్రీడాలను కూడా స్వార్ధ రాజకీయాలు వాడుకునే స్థాయికి బండి సంజయ్ దిగజారారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్‌ను పాకిస్థాన్‌తో పోల్చిన బండి సంజయ్‌పై తగిన చర్య తీసుకోవాలని ఎన్నికల అధికారిని కోరామన్నారు.ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ అధికార ప్రతినిధిలు లింగయాదవ్, వెంకటరమణ, మీడియా కో-ఆర్డినేటర్ వచన్‌కుమార్, శ్రీకాంత్ యాదవ్, జగన్ యాదవ్, మనోహర్ శ్రీనివాస్, చెడె మహేందర్ ఉన్నారు.



దేవాలయానికి దాతల సహకారం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి మండలకేంద్రానికి చెందిన పచ్చ మురళి సీసీకెమెరాలు, ఆమంచి వెంకటేష్, ఏనుగుల నాగప్పలు మైకు, సౌండ్ సిస్టంను బహూకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ లవణం ఉపేందర్ మాట్లాడుతూ చెన్నకేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు తమ ఉదారతను చాటుకోవడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మికచింతనతో మానసికఉల్లాసం, ప్రశాంతత కలుగుతుందని, దేవాలయాల అభివృద్ధికి దాతల సహకారం మరింతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపోలు రాజశేఖర్, కొంపెల్లి సుదేశ్, కానుగంటి మునీష్వర్, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సీఎంను విమర్శించే అర్హత మాజీ మంత్రికి లేదు

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఉమ్మడిఏపీ సీఎం, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయున్ని విమర్శించే హక్కు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి లేదని మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు గురించి మాట్లాడే నైతిక హక్కు జగదీశ్‌రెడ్డికి లేదన్నారు. స్థాయిని చూసి మాట్లాడాలన్నారు.అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



టిప్పర్ ఢీ, ఇద్దరు మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెల్లవారుజామున టిప్పర్ ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మరణించగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై రజినికర్ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి మావో గ్రామానికి చెందిన ప్రహల్లాదు(19) సందీప్ (19)తెల్లవారుజామున క్రషర్ లోకి వెళ్తుండగా అదుపు తప్పి టిప్పర్ బోల్తా కొట్టింది. ఇరువురు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృత దేహాలను భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు. గాయాలైన మరొకర్ని అత్యవసర చికిత్స కొరకు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




ప్రచారం ముగిసింది...
తాయిలాలను తీసుకోండి..

- ప్రలోభాలకు తెరలేపిన అభ్యర్థులు
- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చర్యల కోసం కలెక్టర్ కు ఫిర్యాదు
- తాయిలాలను తిరస్కరించాలి
- ఉపాధ్యాయ, అధ్యాపకులకు టీఎస్‌యూటీఎఫ్ పిలుపు

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారు. ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారు. ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తులు నల్లగొండ జిల్లా ప్రాంత ఉపాధ్యాయులకు రూ .2000 ఫోన్ పే చేసి పూలు అని మెసేజ్ పంపారు. కొందరు ఓటర్లు వాటిని తిరస్కరించి వాపసు చేశారు. మరొక ప్రముఖ సంఘం అభ్యర్థి పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.1000, ఖమ్మంలో రూ 2000, మహబూబబాద్ జిల్లాలో రూ.5000 పంపిణీ చేసినట్లు సమాచారం. అధికార పార్టీ అధికార ప్రతినిధి అని చెప్పుకునే అభ్యర్థి పక్షాన కొన్ని పాఠశాలల్లో ఓటరుకు రూ.2000 చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది. జాతీయ పార్టీ తరఫున ఇంటింటికి రూ.2 నుండి 5.వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది.

కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఖమ్మం, వరంగల్ ,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం ముగియగానే కొంతమంది పోటీదారులు ఉపాధ్యాయులకు ఫోన్ పే ద్వారా ప్రలోభాల కు గురి చేస్తున్నారని పోటీలో నిలిచి ఉన్న అభ్యర్థులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, స్వతంత్ర అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి రిటర్నింగ్ అధికారి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి ఫిర్యాదు చేశారు.

ప్రలోభాలకు తెరలేపిన అభ్యర్థులు - తాయిలాలను తిరస్కరించాలి: యుటీఎఫ్

పలువురు ఉపాధ్యాయులు నగదు తీసుకోకుండా తిరస్కరించారు. వారిని అభినందిస్తున్నామని, పోటీలో ఉన్న అభ్యర్థులు తాము దిగజారి ఉపాధ్యాయుల విలువను దిగజార్చడం పట్ల టీఎస్ యూటీఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసా చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు తాము చేసిన సేవలను వివరించి ఓట్లడగటం కాకుండా డబ్బు పంపిణీ చేసి గెలవాలనుకోవటాన్ని తీవ్రంగా నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలని, పంపిణీ చేసే అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. ఇలా డబ్బుతో ఓట్లను కొనే అభ్యర్థులకు మేధావి వర్గమైన ఉపాధ్యాయులు తగిన విధంగా బుద్ధి చెప్పాలని, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాలని కోరారు.

గుర్రంపోడు తహసీల్దార్ కిరణ్ కుమార్‌పై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకుగాను సెలవుల్లో ఉన్న గుర్రంపోడు తహసీల్దార్ జి. కిరణ్ కుమార్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉత్తర్వులుజారీ చేశారు. గుర్రంపోడ్ తహసీల్దార్‌జి. కిరణ్ కుమార్ విజ్ఞప్తి మేరకు గత నెల 6 నుండి 16 వరకు జిల్లా కలెక్టర్ సెలవును మంజూరు చేశారు. అయితే సెలవు ముగిసిన అనంతరం జనవరి 17న విధులలో చేరాల్సి ఉండగా కిరణ్ కుమార్ విధుల్లో చేరకుండా సెలవును జనవరి 31 వరకు పొడిగించారు. ఆ తర్వాత మరోసారి ఈ నెల1 నుండి 28 వరకు సెలవును పొడగించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా తదితర పథకాల కింద లబ్దిదారుల ఎంపికతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్‌కు సెలవును మంజూరు చేయలేదు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వెంటనే విధులలో చేరాలని కోరడంతో పాటు, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గాను వివరణ ఇవ్వాలని కోరుతూ జి.కిరణ్ కుమార్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అయినప్పటికీ ఈ నెల 25 వరకు కిరణ్ కుమార్ విధులలో చేరకపోవడమే కాకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, స్పందించకపోవడం వల్ల ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో జిల్లా యంత్రాంగానికి తీవ్ర ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో సెలవులో ఉన్న గుర్రంపోడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని, సస్పెన్షన్ కాలంలో సెలవు పై ఉన్న తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు మిర్యాలగూడ పట్టణంలో రెండు పోలింగ్ కేంద్రాలైన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం, జిల్లా పరిషత్ బకాల్వాడ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ ఆఫీసర్, మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, వన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున మంగళవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం హరిబాబు అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లోని పోలింగ్ కేంద్రాలు హరిబాబు పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కెమెరా నిఘాలో పోలింగ్ జరగనుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ భారీ బందోబస్తు, 144 సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. వారి వెంట రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఠాకూర్ రామకృష్ణ ఉన్నారు.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు కేటాయించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మార్చి 20న జరిగే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మార్చి 29న ఐదు ఎమ్మెల్సీ ల పదవీకాలం ముగుస్తుందన్న కాంగ్రెస్ పార్టీకి నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం ఉందికాబట్టి జనాభాలో 50శాతం పైగా ఉన్నబీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించి నిజంగా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,ఎర్రబెల్లి దుర్గయ్య,దోనేటి శేఖర్,కుమ్మరికుంట్ల సుధాకర్,మహేష్, మదన్, ప్రసాద్,రాకేష్, గణేష్,నవాజ్,శివ,చింటూ, వెంకటేష్, పవన్, రమేష్, నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- వార్షికోత్సవ వేడుకలో.. రిటైర్డ్ ప్రిన్సిపాల్ మద్ది నరసింహారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మద్ది నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సుమంగళీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన శ్రీ లక్ష్మి వెంకట సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలో ఆయన మాట్లాడారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధించవచ్చునని అన్నారు. జీవితంలో ఏది సాధించాలన్న చదువుతోనే సాధ్యమన్నారు. కరస్పాండెంట్ కారింగుల బాలగౌడ్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాలతో పాటు వివిధ ఎంట్రెన్స్ టెస్టులలో కూడా జాతీయ, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందనీ అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు రు.10 వేలు, నలుగురు విద్యార్థులకు రూ.2వేలు, ఇద్దరి విద్యార్థులకు రూ.1000 చొప్పున కళాశాల కరస్పాండెంట్ కారింగుల బాల గౌడ్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు టీచర్ హైమవతి, కళాశాల ఛైర్మన్ కారింగుల విజయలక్ష్మి, కరస్పాండెంట్ బాల గౌడ్ , ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో పట్టణంలోని కాకతీయ విద్యార్థులు ప్రతిభ చాటి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ చీదళ్ల వెంకట్ తెలిపారు. మంగళవారం ఆయన పాఠశాలలో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో పి.తన్ని రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకు, వై.వేదిక్ రాష్ట్ర స్థాయి 5వ ర్యాంక్, ఆర్.జ్వితేష్ గురుసాత్విక్ జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు, జె.యశ్వంత్, ఎల్.ఇశాంత్, ఉదయ్‌కుమార్, తన్విశ్రీ,వివేకానందర్, మణిచందన్, అంజలి, సాయి తులసీలు డిస్ట్రిక్ కన్సోలేషన్ ర్యాంక్‌లు సాధించినట్లు తెలిపారు. ఇటువంటి పరీక్షల వల్ల విద్యార్థులకు లాంగ్వేజీల్లో మంచి పట్టు సాధించడం జరుగుతుందని తద్వారా జాతీయ స్థాయిలో ఉండే పరీక్షల్లో మంచి మార్కులు సాధించి జాతీయ, అంతర్జాతీయ యూనివర్సిటీల్లో సీటు సాధించడానికి ఈ ఒలంపియాడ్స్ ఎంతో తోడ్పడుతుందన్నారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ గుండా హరినారాయణ, ప్రిన్సిపాల్ సతీష్‌లు అభినందించారు.

వివాహ వార్షికోత్సవం, కంపెనీ ప్రారంభోత్సవానికి హాజరైన వేముల పుష్ప

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అర్థం శ్రీనివాస్ రాజేశ్వరిల 25వ వివాహ వార్షికోత్సవ మహోత్సవం, అదేవిధంగా సూర్య ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప హాజరయ్యారు. నూతనంగా నిర్మించిన సూర్య ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య ప్రముఖ వ్యాపారవేత్త పసునూరి దయాకర్ పుల్లెంల అచ్చాలు జేరిపోతుల భరత్ ప్రజ్ఞాపురం సత్యనారాయణ దూదిమెట్ల వెంకన్న బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు .

జేఆర్‌ఎఫ్ సాధించిన గోపి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఆదివారం ప్రకటించిన యూజీసీ నెట్ ఫలితాల్లో కె. గోపి జేఆర్‌ఎఫ్ సాధించినట్టు ఎకనామిక్స్ ఫోరం కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య తెలిపారు. మంగళవారం గోపిని ఆయన అభినందించారు. నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ లో జేఎల్ కోచింగ్ లో గోపీ జనరల్ స్టడీస్ పేపర్ ఎంగేజ్ చేసి, రెండు మోడల్ పేపర్స్ రూపొందించారని తెలిపారు.

అడుగంటుతున్న భూగర్భ జలాలు...
ఎండిపోతున్న పంటపొలాలు

- పశుగ్రాసంగా వరి పంట చేలు .
- కన్నీరు పెడుతున్న మండల రైతాంగం



నవతెలంగాణ-రామన్నపేట

ఎప్పుడైనా ఏ సీజన్లోనైనా రైతులకు కష్టాలు, నష్టాలు, బాధలు, కన్నీరు తప్పడం లేదు. రైతులకు కష్టాలు వైఫేలా తన చుట్టే ఉంటాయన్నది నగ్నసత్యం. ప్రకృతి ఎలా ఉన్నా కష్టాలు, ..నష్టాలు పడాల్సిందే రైతులే.ఏ రూపంలోనైనా రైతులను కష్టాలు నష్టాలు చుట్టూ ముట్టుతూనే ఉంటాయి. అతివృష్టి అయితే ఒక కష్టం... అనావృష్టి అయితే మరో రకమైన కష్టం... వెరసి కష్టానికి, నష్టానికి బ్రాండ్ అంబాసిడర్ రైతు అని చెప్పుకోవచ్చు..

వేగంగా అడుగంటుతున్న భూగర్భజలం

మూసీనది, ఆసిఫ్ నహర్ కాలువ పరిధిలోని ఎగువ భూభాగంలో రామన్నపేట మండల వ్యాప్తంగా భూగర్భజలాలు వేగంగా అడుగంటుతున్నాయి.ఈ వానాకాలంలో వర్షాలు కొంతమేరకు కురిసిన ఒక మోస్తారు వర్షాలు కురువలేదు.దీంతో మండలంలోని నాన్ ఆయకట్టు ప్రాంతాల్లోని గ్రామాల చెరువులు, కుంటలు నీరు లేక వెలవెల పోతూ కనిపిస్తున్నాయి. వర్షాకాలంలో భూగర్భ జలం ఒక మోస్తారుగానే ఉన్న ఎండలు ముదురుతున్న కొద్దీ ఒక్కసారిగా 8, 9 మీటర్ల లోతుకు పడిపోయాయి. అప్పటివరకు ఒక మోస్తారుగా పోసిన బోరు బావుల నీరు తగ్గుముఖం పట్టాయి. దీంతో ఎండాకాలంలో సాగుచేసిన వరి పంట చేలకు నీరు అందక క్రమేణా ఎండిపోతుండడంతో రైతులు పొట్ట దశలో ఉన్న వరి పంట చెళ్లలో పశువులను, గొర్లను మేపుతూ పశుగ్రాసంగా ఉపయోగిస్తున్నారు. మరికొందరు రైతులు గొర్రెల మేతకు అమ్ముకుంటున్నారు.



కన్నీరు పెడుతున్న రైతాంగం..

ఆరుగాలం శ్రమించి వేల రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే భూగర్భ జలం అడుగంటడంతో చేతికి అందకుండానే పొట్ట దశలోనే ఎండిపోతున్న వరిచెల్లను చూసి రైతులు కన్నీరు పెడుతూ తల్లడిపోతున్నారు. దుక్కులు దున్నే సమయంలో నిండుగా పోసిన బోరు బావులు వరిచేల్లో పొట్టదశకు చేరుకోగానే ఒక్కసారిగా బోర్లు ఎండిపోవడంతో పెట్టుబడులు రాని పరిస్థితి ఏర్పడింది. ధర్మారెడ్డిపల్లి కాల ద్వారా నీరు పారి చెరువులు, కుంటలు నిండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలు రైతులు పేర్కొన్నారు.

సాగునీటి కోసం 9 బోర్లు వేశా

కొత్తమోటే బక్కులు, రైతు రామన్నపేట



మూడున్నర ఎకరాల భూమి దున్ని వరి నాటు వేశాను.వరి పొట్టదశకు చేరింది. ఎండలు ముదురుతున్న కొద్దీ 15 రోజులుగా ఒక్కోమడికి నీరందక ఎడిపోతు వస్తుంది. గత డిసెంబర్‌లో లక్ష రూపాయలు ఖర్చుపెట్టి 240 ఫీట్ల లోతుకు బోరు వేశా. కొత్త విద్యుత్ మోటారు బిగించాను. రెండించుల నీరు వచ్చింది.ఎండలు ముదురుతుండడంతో పూర్తిగా ఎండిపోయింది. గతంలోని బోరు, ప్రస్తుతం కొత్త బోరు రెండు ఒక చిన్న దారలాగా పోస్తూ ఉన్నాయి. ఐదేండ్లుగా తొమ్మిది బోర్లు వేశా.సుమారు 5 లక్షల వరకు ఖర్చు పెట్టాను. అయినా సమృద్ధిగా నీరు పడలేదు. పొలం ఎండిపోయి పశువులను వేపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ధర్మ రెడ్డిపల్లి కాలువలోకి నీరొచ్చి ఉంటే భూగర్భజలం అడుగంటేది కాదు. ప్రభుత్వం ఎండిపోయిన పంటచేలకు నష్ట పరిహారం ఇచ్చే ఆదుకోవాలి.

ఎండిపోతున్న వరిచేలకు నష్టపరిహారం ఇవ్వాలి

రైతు సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ బోయిని ఆనంద్,మండలఅధ్యక్షులు విజయభాస్కర్



ఎండాకాలం సీజన్‌లో వరి నాట్లు వేసిన వరి పంట చేలు ఎండిపోయి రైతులు పెట్టుబడి నష్టపోతున్నం దున ప్రభుత్వం వ్యవసాయ, రెవెన్యూ అధికారుల చేత క్షేత్రస్థాయిలో పర్యటించి ఎండిపోతున్న పంటచేలను గుర్తించి నష్టపరిహారాన్ని అంచనా వేయాలి.ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం అందించాలి.మూడెకరాల వరకు రైతుభరోసా వేశామని ప్రభుత్వం చెబుతున్నా చాలామందికి భరోసా అందలేదు.రుణమాఫీ జరగని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి.

రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట



ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎంవిఎన్ భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బెరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రైతులకు రెండు లక్షలు బ్యాంకుకు అప్పులు చెల్లించవద్దని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి నేటికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి గెలిపించిన రైతాంగానికి కేంద్రం చెల్లించాల్సిన వడ్డీ కూడా చెల్లించకపోవడంతో రైతాంగం తీవ్ర అప్పులలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు కన్నా ఎక్కువగా రైతాంగానికి రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.15000 చొప్పున ఇస్తామని చెప్పి నేటికీ సక్రమంగా ఏ రైతుకు కూడా డబ్బులు జమ చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇస్తానని చెప్పిన రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సన్నధాన్యం కు బోనస్ 500 రూపాయలు అందరి ఖాతాలలో వెంటనే వేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్స్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కందాల శంకర్ రెడ్డి,దుగ్గి బ్రహ్మం,మందడి రామిరెడ్డి, దేవరం వెంకటరెడ్డి,బెల్లంకొండ సత్యనారాయణ,ఉప్పలయ్య, పల్లా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే

నవతెలంగాణ- చండూరు



స్థానిక డాన్‌బోస్కో కళాశాలలో మంగళవారం 2024-25 ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడుకోలు పలుకుతూ ఫేర్వెల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ బాలశౌరెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య విద్యార్థుల యొక్క విద్యా జీవితంలో అత్యంత కీలకమైన దశ అని ఈ దశలో అనేక ఆటు పోట్లు మానసిక అవరోధాలు ఒత్తిళ్ళు ఎదుర్కోవలసి వస్తుందని వాటిని డాన్ బోస్కో విద్యార్థులకు ఎలాంటి మానసిక ఒత్తిళ్ళు లేని విద్యను ఈ కళాశాల అందిస్తుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరములో అన్ని అంశాలలో అత్యుతమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థి సిరిప్రగడ రేవంత్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం ఇడికుడ గ్రామ విద్యార్థికి ఈ సంత్సర డాన్ బోస్కో ఉత్తమ విద్యార్థి అవార్డు అందజేశారు. ఈ అవార్డుకు గాను 2000 రూపాయల నగదు బహుమతి, ప్రశంసా పత్రం ఫాదర్ జోసెఫ్ పాండిచేరి చేతులమీదుగా అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ఆద్యాపకులు, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో గాంధీజీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - చండూరు



స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మంగళవారం కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చి, పతకాలు సాధించిన విద్యార్థులకు స్థానికులు ఎస్.ఐ. నర్సింగ్ వెంకన్న అభినందనలు తెలిపారు. ఆదివారం నల్లగొండ లోని శివాంజనేయ గార్డేన్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ వారియర్స్ కప్- 2025 లో చండూరు గాంధీజీ పాఠశాల విద్యార్థులు ఏకంగా పది బంగారు పథకాలు, ఏడు రజత పథకాలు, 7 కాంస్య పథకాలు, 4 ప్రశంసా పథకాలు సాధించి విజయ దుందుభి మోగించారు. బంగారు పథకాలను సాధించిన విద్యార్థులు శ్రీనిధి, ఓం, ఐశ్వర్య, చక్రధర్, అభినయ్, లలిత్ కిషోర్,విజయ్ కాంత్ లు, వెండి పథకాలు సాధించిన విద్యార్థులు సహస్ర, దినేష్, చరణ్, అభినవ్, గోపిలతలు, కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు దినేష్, గోపిలత, తేజస్విని, లలిత్ కిషోర్, త్రినాధ్, ఆశ్రిత, విజయ్ కాంత్ లు వున్నారు. విజేతలైన విద్యార్థులను చండూరు ఎస్సై నర్సింగ్ వెంకన్న బహుమతులను, మెడల్స్ ను, సర్టిఫికెట్లను అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కరాటే శారీరక దృఢత్వానికీ , మానసిక వికాసానికి దోహద పడుతుందని, ప్రతి విద్యార్థి , డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, కరాటే కోచ్ శ్రీధర్ సాగర్, గణేష్, యాదగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



విద్యార్థులు విద్యతో పాటు, సమాజసేవలో పోటీతత్వాన్ని అలవార్చుకోవాలని జనని ఫౌండేషన్ చైర్మెన్ మైదం భాస్కర్ అన్నారు. జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరు మండలకేంద్రంలో మంగళవారం వీఆర్ కళాశాలలో టాలెంట్ టెస్ట్ 2025 నిర్వహించారు. మండల స్థాయిలో వివిధ పాఠశాలల నుండి 223 మంది పదవ తరగతి విద్యార్థులు హాజరయ్యారు. తెలంగాణ గెజిటెడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట శ్రీనివాస్ హాజరై పరిషత్ టాలెంట్ టెస్ట్ నిర్వహణను పరిశీలించారు. టాలెంట్ టెస్ట్ పరీక్షలకు సహకరించిన వీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాలంఅయ్యప్ప, వివిధ పాఠశాలల చెందిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పేరపుఆనంద్, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కుంతవత్ కమలాకర్, కోశాధికారి శ్రీకాంత్, జూకంటి సంపత్,ఎలగందుల శ్రీకాంత్, జూకంటి కృష్ణ,జూకంటి సిద్ధులు, పడకండి చంద్రశేఖర్, కుజ్జఉదయ్, కట కామోజు దీపక్‌చారి,కొంతం రవి, కర్రె వికాస్ తదితరులు పాల్గొన్నారు.

జాన్‌వెస్లీని సన్మానించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-చౌటుప్పల్



వలిగొండ మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ సీపీఐ(ఎం) బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ కమిటీ నాయకులు బత్తుల దాసు, బాతరాజు దశరథ, బొడ్డు అంజిరెడ్డి, పర్నె ధర్మారెడ్డి, చీకూరి ఈదయ్యగౌడ్, చిలివేరు జంగయ్య పాల్గొన్నారు.

వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో ఫ్రూట్ ఫెస్టివల్

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్

పట్టణంలోని శాంతినగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ ప్రైమరీ స్కూల్‌లో మంగళవారం ఫ్రూట్ ఫెస్టివల్, సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎండి.కలీం మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు, డ్రైఫ్రూట్స్, వివిధ రకాల వైజ్ఞానిక నమూనాలను, ప్రయోగాలను ప్రదర్శించారని అన్నారు.అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిల్ప, అన్నపూర్ణ, షబానా, కరుణ, నాజియా, కీర్తన, సుమలత, ఫర్హానా, నిఖిత, ఆసియా, నస్రీన్, హబీబా, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

వేసవిలో తాగునిటీ ఏద్దడిని నివారించాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యస్ కె యాకూబ్ ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం మండల పరిధిలో ని కీతవారిగూడెం గ్రామంలో సుందరి బిక్షమయ్య భవన్ లో మాజీ సర్పంచ్ ఏమగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లడుతూ వేసవి కాలం వస్తుండటం తో ప్రభుత్వం తాగు నీటి విషయం లో తగిన జాగర్త లు తీసుకోవాలని సూచించారు అసలే స్థానిక ప్రజా ప్రతినిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటూ పడిందని ప్రత్యేక అధికారులు నామ మాత్రంగ వస్తూ తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అని అన్నారు ఇప్పటికే కొన్ని గ్రామాల్లో నీటి సరఫరా సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అధికారులు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేసారు కావున ప్రభుత్వం తక్షణమే తాగు నీటి ఏద్దది నివారణకు చర్యలు తీసుకొని గ్రామాలని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో. తుమ్మల సైదయ్య ఏమగాని వెంకటేశ్వర్లు యానాల సోమయ్య మాజీ ఎంపీటీసీ జుట్టుకొండ కళమ్మ అర్జున్ దోసపాటి భిక్షం సుధాకర్ బొల్లేపల్లి శ్రీనివాస్ మీసాల మట్టయ్య అంబటి బిక్షం పాల్గొన్నారు

హత్యాయత్నం చేసిన వ్యక్తి రిమాండ్



నవతెలంగాణ-చివ్వెంల

హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహేశ్వర్ వెల్లడించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మోతె హనుమంతు(65) అనే వ్యక్తి ఈనెల 21న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో తన ఇంటికి సమీపములో ఉన్న బ్రిడ్జి క్రింద ఉన్న నీటి గుంటలో చేపలు పడుతున్నాడు. ఆ సమయంలో అదే మండలంలోని మోదీన్‌పురం గ్రామానికి చెందిన రెవెల్లి మహేశ్ అతని దగ్గరికి వచ్చి హత్య చేసేందుకు ప్రయత్నించి దాడి చేశాడు. పగిలిన బీరు సీసాతో గొంతు కోసి, బురదలో తొక్కి, పారిపోయాడు. గత కొంత కాలంగా రెవెల్లి మహేశ్ ఆరోగ్యం బాగోలేక పోవటం వలన మోతె హనుమంతు తనపై చేతబడి చేశాడని భావించి అతనిపై హత్యయత్నం చేసినట్లు తెలిపారు. మోతె హనుమంతు కుమారుడు దశరథ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మహేశ్‌ను అరెస్టు చేసి రిమాండుకు పంపించామని ఎస్సై తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి సన్మానం



నవతెలంగాణ-వలిగొండ

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం మొదటిసారిగా యాదాద్రి భువనయ జిల్లా వలిగొండ మండలానికి మంగళవారం వచ్చిన సందర్భంగా జాన్‌వెస్లీని ఎస్ఎఫ్ఐ రామన్నపేట డివిజన్ మాజీ నాయకులు కల్యూరి ఎల్లయ్య, సీపీఐ(ఎం) వెల్వర్తి గ్రామ కమిటీ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కల్యూరి ముత్యాలు, కల్యూరి లక్ష్మణ్, కల్యూరి వాసులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- రేపు 200 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నిక
- మార్చి 3న ఓట్ల లెక్కింపు



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది . ఎన్నికల రెండు రోజులు ముందే ప్రచారం బంద్ చేయాల్సిన అవసరం ఉంది. వరంగల్ ఖమ్మం నల్లగొండ నియోజకవర్గంలో 12 జిల్లాలో. 191 మండలాల్లో 200 పోలింగ్ కేంద్రాలలో ఈనెల 27 ఎన్నికలు జరగనున్నాయి. బరిల 19 మందినిలిచారు .. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా, నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. .

పోటీలో ఉన్న 19. మంది అభ్యర్థులువీరే..

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ లో భాగంగా 3గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు నిలిచారుఅలుగుబెల్లి నర్సిరెడ్డి, పులి సరోత్తంరెడ్డి, శ్రీపాల్రెడ్డి. పింగిళి, పూల రవీందర్, గాల్రెడ్డి హర్షవర్ధన్రెడ్డి, ఎస్.సుందర్రాజు, డాక్టర్ కొలిపాకవెంకటస్వామి, లింగిడి వెంకటేశ్వర్లు, అర్వస్వాతి, కంటె సాయన్న, పన్నాల గోపాల్రెడ్డి,ఏలె చంద్రమోహన్, చాలిక చంద్రశేఖర్, జంకిటి కైలాసం, జి.శంకర్, తలకోల పురుషోత్తంరెడ్డి, తాటికొండ వెంకటరాజయ్య, దామెరబాబురావు, బంక రాజు. బరిలో నిలిచారు.

27న 200 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నిక.

ఖమ్మం- నల్గొండ-వరంగల్ నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాల్లో 191 మండలాల్లో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ముసాయిదా జాబితా ప్రకారం 25797 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుష ఓటర్లు 15వేల 483 మంది ఉండగా మహిళా ఓటర్లు పదివేల 314 ఉంది ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

మార్చి 3న ఓట్ల లెక్కింపు

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ను నల్గొండ సమీపంలోని అర్జాల బావి వద్ద ఉన్న మార్కెటింగ్ గోదాంలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయమై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

విద్యార్థుల ఎదుగుదలలో తల్లిపాత్ర ప్రముఖమైనది

- గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో దశమ వార్షికోత్సవం



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థుల ఎదుగుదలలో తల్లి పాత్ర ఎంతో ప్రముఖమైనదని ధర్మజాగరణషా సంయోజక జనరల్ సెక్రెటరీ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్‌లో స్థానిక గ్రీన్‌గ్రోవ్ పాఠశాల దశమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణాఅనిల్‌కుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులకు కేవలం మార్కులతో కూడిన బట్టీ చదువు అవసరం లేదని, విలువలతో కూడిన విద్యనందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. ఛత్రపతి శివాజీని తీర్చిదిద్దిన తల్లి జిజియాబాయిలాగా ప్రతి తల్లి ఉండాలని ఆశించారు. మండల విద్యాధికారి గురువారావు మాట్లాడారు. రాబోయే పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని సూచించారు.ఒత్తిడి లేని విద్యతో విజయాలు సాధ్యమన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువుర్ని అలరించాయి. ఈ కార్యక్రమంలో సినీ నటి రాగిణి, వ్యాఖ్యాత ఆర్టిస్ట్ వేణుశ్రావణ్, అనిల్‌రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారులు బండి అనిల్‌కుమార్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వెంటపటి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులుగా అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, తమదైన పాత్ర పోషించి అలరించారు. స్వరిపాలన దినోత్సవం సందర్భంగా.. తమదైన స్థాయిలో అత్యున్నతమైన ప్రతిభ కనపరచి, రాణించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసి, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకోవాలన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొట్ల రిషికేష్ గౌడ్, విద్యాశాఖ మంత్రిగా తునికి జోషిత, ఎమ్మెల్యేగా గుగులోతు చంద్రశేఖర్, గవర్నర్గా గౌడిచర్ల ఆరాధ్య, జిల్లా కలెక్టర్గా రామనబోయిన ప్రవస్థి,జిల్లా విద్యాశాఖ అధికారిగా వీరబోయిన భవ్యశ్రీ, ఎంఈఓ గా బండ అవంతిక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా గాజుల నందిత,మండల పరిషత్ అధ్యక్షురాలుగా సంటి దీక్షిత, మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కసరబోయిన మనిశ్రీ, తహసిల్దార్ గా దాసరి రోహన్, గ్రామ సర్పంచ్ గా చిర్ర జయదేవ్. పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్,గట్టు మాధవి, నిమ్మనబోయిన నవీన, బండారు భవాని,జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, గుండ్ల ఆంజనేయులు, మాలోతు కృష్ణ, అబ్బగాని మంజుల, రమాదేవి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సోమ నరసయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా తిరుమలగిరి మున్సిపాలిటీ కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమ నరసయ్య ఎన్నికయ్యారు. తిరుమలగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఉంటూ సంఘం సమస్యల పట్ల బాధ్యత వహించి సమస్యలను పరిష్కరిస్తూ కృషి చేస్తున్నడంతో ఆర్యవైశ్య సంఘం గుర్తించి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేశారు. కార్యదర్శులు ఎంపిక చేయడంతో సోమనసయ్య మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పాటుపడతారని తెలిపారు.

పెన్షనర్ల క్రీడోత్సవాలు ఐక్యతకు నాంది

- రాష్ట్ర సంఘం అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య



నవతెలంగాణ-హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా కోదాడ లో వచ్చే నెల 16, 17, 18 తారీకుల్లో జరగనున్న రాష్ట్రస్థాయి ప్రభుత్వ పెన్షనర్ల క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు పెన్షనర్ల ఐక్యతకు నాంది పలకాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య పిలుపునిచ్చారు. హుజూర్నగర్ ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో మంగళవారం జరిగిన సామూహిక జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కోదాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పెన్షనర్ల క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంలో మంచి స్పందన లభిస్తున్నట్లు వెల్లడించారు. సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పోటీల విజయవంతానికి పలు జిల్లా సంఘాలు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా కోదాడ యూనిట్ సుమారు నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు వెల్లడించారు. మహిళా పెన్షనర్లు కూడా అధిక సంఖ్యలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు మ్యూజికల్ చైర్ పోటీలతోపాటు క్యారమ్స్, టెన్నికాయిట్ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లకు నిర్వహించనున్న ఈ పోటీలు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే అవకాశం ఉందన్నారు. కాగా అపరిష్కృతంగా ఉన్న ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందినట్టు తెలిపారు. హెల్త్ కార్డుల కోసం పోరాటం జరుగుతున్నట్లు సీతారామయ్య అన్నారు. వచ్చేనెల చివరినాటికి ఉద్యోగ విరమణ చేసిన వారికి అన్ని బెనిఫిట్స్ అందే అవకాశం ఉందన్నారు. సమావేశానికి హుజూర్నగర్ సంఘం అధ్యక్షులు చెన్నా సోమయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, పెన్షనర్ల సంఘం నాయకులు కోటయ్య, దేవదానం, నారప రాజు వెంకటేశ్వరరావు, కెవిఎస్ మూర్తి, వేముల వెంకటేశ్వర్లు ,లక్ష్మయ్య, చంద్రయ్య, ధర్మారి వెంకటేశ్వర్లు, తాటి ప్రభాకర్ రెడ్డి, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లిని సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

స్టార్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రగతి డిగ్రీ కాలేజ్ ఆఫ్ ఉమెన్స్ చెందిన 180 మంది విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళవారం భూదాన్‌పోచంపల్లిని సందర్శించారు.చేనేత వస్త్రాల కార్మికుల కళా నైపుణ్యం గొప్పదని కొనియాడారు.కార్మికులు వార్పు రంగులద్దకాలు రాట్నం మారుతున్న కాలాన్ని కనుగుణంగా చేనేతవస్త్రాలు పోచంపల్లి చేనేత వస్త్రాలుప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని కార్మికులు వివరించారు.వస్త్రాల తయారీ నూతన డిజైన్లు ఎంతో ఆకర్షణీయంగా టూరిజం పార్క్ చేనేత కార్మికుల గృహాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో స్టార్స్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అజయ్‌కుమార్, ప్రతినిధులు ఆరిఫ్, అస్లం, ఆజం, అధ్యాపకులు కృష్ణవేణి ,అనురాధ, అమృత చంద్రావతి ఉన్నారు గైడ్ గా గోనీగంటి సుభాష్ వ్యవహరించారు.ఈ సంస్థ ద్వారా హైదరాబాదులోని 5000 పాఠశాలలు విద్యార్థులు నూతనంగా నేర్చుకోవాలని ప్రతినిత్యం క్షేత్రపర్యటనలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

గానుగ బండ పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని గానుగబండ పంచాయతీ కార్యదర్శి ఇంద్రబాబును సూర్యాపేట జిల్లా కలెక్టర్ మంగళవారం సస్పెండ్ చేశారు. ఇటీవల హుజూర్నగర్ లో భగీరథ నీటి సరఫరా సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో గానుగ బండ గ్రామపంచాయతీ పరిధిలోని భగీరథ నీటి సరఫరా విషయంపై సంబంధిత అధికారులు అందించిన నివేదికకు గానుగబండ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇచ్చిన వివరణకు పొంతనలేని కారణంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సస్పెండ్ చేసినట్లు తెలిసింది.



క్రీడాకారుల్ని ముందుకి తీసుకెళ్లడమే లక్ష్యం

- జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి

నవ తెలంగాణ-చింతలపాలెం

ప్రతి ఒక్క క్రీడాకారుడిని ముందుకి తీసుకు వెళ్లడం మా లక్ష్యమని జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్ అందించడం జరిగిందన్నారు. మండల కేంద్రాన్ని రాబోయే రోజుల్లో పెద్దల సహకారంతో స్పోర్ట్స్ హబ్ గా, మినీ స్టేడియం వచ్చే విధంగా ప్రతి క్రీడాకారుడికి, యువకులకు అందుబాటులో ఉండే విధంగా చేయడమే మా ప్రధాన లక్ష్యం ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాల నాగిరెడ్డి జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, కబడ్డీ క్రీడాకారుడు తన్నీరు శ్రీను, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, స్కూల్ పిఈటి షేక్ ఉస్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



'టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికులు క్షేమంగా రావాలి'

నవతెలంగాణ-గరిడేపల్లి

నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికులు ఇంజనీర్లు క్షేమంగా తిరిగి రావాలని గరిడేపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రార్థన చేశారు. టన్నెల్లో కార్మికులు పనిచేస్తున్న సమయంలో మట్టికూలి నీటితో నిండిపోయి సొరంగంలో చిక్కుకుపోయిన 8 మంది కార్మికులు, ఇంజనీర్లు క్షేమంగా తిరిగి రావాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో గరిడేపల్లి మండల భవన కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు, ఎస్‌కె పాష, మస్తాన్, నాగుల్ మీరా, విజయ్, వెంకటమ్మ, భద్రమ్మ లక్ష్మి శ్రీదేవి, భూలక్ష్మి, స్వప్న, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



అప్రమత్తత, అవగాహనతో ఎయిడ్స్ నివారణ

డా సుచరిత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అప్రమత్తత, అవగాహనతో ఎయడ్స్‌ను నివారించొచ్చని ప్రముఖ డాక్టర్ సుచరిత, తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి బిక్షపతిరావు, తెలంగాణ స్టేట్ ఎన్ఎస్ఎస్ యూత్ ఆఫీసర్ నరసింహ గౌడ్, ఓ ఎస్ డి 2 విసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి అధ్యక్షతన జరుగుతున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాని కి మంగళవారం వారు హాజరై మాట్లాడారు. బాల బాలికలపై దేశవ్యాప్తంగా లైంగిక దాడులు జరుగుతున్న దృష్ట్యా యువత చైతన్యవంతమై అవగాహన కల్పించి సహానుభూతి కల్పించే సమాజం కొరకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి అతిధులు ఆచార్య కొప్పుల అంజిరెడ్డి నరసింహ గౌడ్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, డా మారం వెంకటరమణారెడ్డి, వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నాగార్జున కొండకు లాంచీలు నిలిపివేత

నవతెలంగాణ- నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నుండి నాగార్జున కొండకు నడిపే తెలంగాణ టూరిజం లాంచిలను మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నిలిపివేస్తున్నట్లు టూరిజం అధికారులు తెలిపారు . మహాశివరాత్రి సందర్భంగా నాగార్జునసాగర్ హిల్ కాలనీ నుండి సాగర్ జలాశయం మధ్యన ఉన్న ఏలేశ్వరం కొండకు టూరిజం లాంచీల రాకపోకలను కొనసాగిస్తారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పర్యాటకులను ,భక్తులను టూరిజం లాంచీలలో ఏలేశ్వరం కొండకు చేరవేస్తారు. మధ్యాహ్నం తర్వాత ఏలేశ్వరం కొండపై ఉన్న వారందరినీ సాయంత్రం వరకు కూడా తిరిగి లాంచీలలో తీసుకువస్తారు. అందుకని సాగర్ సందర్శనకు వచ్చే పర్యాటకులు బుధవారం ఒక్కరోజు మాత్రం నాగార్జున కొండకు లాంచీల రాకపోకలు నిలిపివేయడంతో నాగార్జున కొండ మ్యూజియం చూసే అవకాశం ఉండదు. ఈ విషయాన్ని దృష్టి లో పెట్టుకొని పర్యాటకులు సహకరించాలని అధికారులు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- కలెక్టర్ హనుమంతరావు



నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నతస్థాయిని అధిరోహించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం భువనగిరి పట్టణంలోని ఎంఎస్‌ఆర్ గార్డెన్‌లో ఎస్సీ,ఎస్టీ,బీసీ వసతి గృహసంక్షేమ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ అవగాహనా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులంతా కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయిలో ఉండాలన్నారు.రాబోయే 23 రోజులలో పరీక్షలకు ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100 శాతం ఉత్తీర్ణత పొంది జిల్లాకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పైస్థాయికి వెళ్ళడానికి మొదటి మెట్టు అని సూచించారు. విద్యార్థులు ఒకటికి రెండు సార్లు చదివి తనకుతానే అంకితభావంతో రాసి పరిశోధించుకోవాలన్నారు. ప్రభుత్వం సంక్షేమహాస్టల్స్‌లో మంచి భోజనం అందజేస్తున్నందున సమయానికి ఫుడ్ తిని జ్ఞాపకశక్తి పెంచుకొని మంచిగా చదవాలన్నారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలగా మార్చేది చదువు ఒక్కటే మార్గమని హితవు పలికారు. మంచిగా చదువుకొని మంచిగా చదువుకొని జిల్లాలో పదవ తరగతిలో టాప్ ఎవ్వరైతే టాప్ మార్కులు సాధిస్తారో వారికి సైకిల్ బహుమతిగా ఇచ్చి తలిదండ్రుల, జిల్లా యంత్రాంగం సమక్షంలో సన్మానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సత్యనారాయణ, వెనుకబడిన తరగతు అధికారి యాదయ్య, సాంఘికసంక్షేమ అధికారి వసంతకుమారి, జేఏసీ ఛైర్మెన్ ఎం.ఉపేందర్‌రెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ తారాబాయి, ఇంపాక్ట్ మోటివేషనల్ టీం, హెచ్‌డబ్ల్యూఓ ప్రెసిడెంట్ ఇమాన్యూల్, సెక్రెటరీ శైలజ, వసతి గృహ సంక్షేమఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా విస్తృతంగా అవగాహన



- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం తన చాంబర్లో వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల వడదెబ్బ గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు డాక్టర్ సలహాలను పాటించాలని, ఎండ సమయంలో బయటికి వెళ్లకుండా ఉండాలని, తప్పని పరిస్థితి బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు తీసుకోవాలని , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పొట్ల శ్రీనివాస్ వడదెబ్బ కారణాలు, నివారణ చర్యలు, ముందు జాగ్రత్త చర్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వడదెబ్బపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు .ఈ కార్యక్రమంలోబీడి సి హెచ్ ఎస్ మాత్య నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

ప్రతిభా పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- సీఐ రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రతిభా పరీక్షలను విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలని వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 2 నిర్వహించే నల్లగొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని మంగళవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ పదో తరగతి విద్యార్థులకు మొదటిసారి రాసే కామన్ ఎగ్జామ్ కు విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఇప్పటివరకు ఎంత చదివాం,. ఇంకా ఎంత కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని నెరవేరెందుకు కృషి చేయాలన్నారు. ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ని అభినందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పదో తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ పరీక్షను ఉపయోగపడుతుందన్నారు. అన్ని నియోజకవర్గ కేంద్రాలు మండల కేంద్రాల్లో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విద్యార్థులు 30 రూపాయల ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, నల్గొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఏ సైఫ్, మారుపాక కిరణ్, స్పందన,సిరి ,సాయి, ప్రణవి, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అక్రమ రవాణా చేస్తున్న రేషన్ డీలర్ల అరెస్టు



నవ తెలంగాణ- నాగర్జునసాగర్

రేషన్ బియ్యాన్ని బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ డీలర్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 24న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నాగార్జునసాగర్ బోర్డర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా చింతలపాలెం రోడ్డు నుండి ఒక ఐచర్ వాహనం అనుమానాస్పదంగా ఆంధ్ర వైపు వస్తుండగా వాహనాన్ని ఆపే క్రమంలో అందులో నుండి ఒక వ్యక్తి దూకి పారిపోగా మిగిలిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. వీరిలో రేషన్ డీలర్లు మనమాల నరసింహ, సభావత్ విజయ్ లు ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా వచ్చే కమిషన్ సరిపోకపోవడంతో రేషన్ బియ్యాన్ని దళారులకు అధిక రేటుకు అమ్ముకుంటున్నారు. నాయకుని తండాకు చెందిన దేవుజా నాయక్ అనే రేషన్ డీలర్లతో కలిసి చింతలపాలెం గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి ద్వారా ఆంధ్రకు చెందిన బియ్యం వ్యాపారులైనతిరువాయి పాటి వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు కు సంబంధించి ఐచర్ వాహనంలో చిలకాపురం డీలర్ నరసింహ దగ్గరికి వెళ్లి 50 బస్తాలపీడీఎస్ బియ్యాన్ని లోడుచేసుకున్నారు. అక్కడి నుండి గరికనేటి తండాలో మరో రేషన్ డీలరొ సపావత్ విజయ్ దగ్గర 30 బస్తాల్ బియ్యాన్ని ఎక్కించుకొని ఆంధ్రకు వెళ్తున్నారు. సాగర్ చెక్‌పోస్టువద్ద పోలీసులు వారిని పట్టుకొని 39.5 క్వింటాళ్లబియ్యాన్ని ,ఐచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు .ఆ వాహనంలోఉన్న నరసరావు పేటకు చెందిన డ్రైవర్ బ్రహ్మం రాజును , దుర్గికి చెందిన వెంకటేశ్వర్లు ,చిల్కాపురానికి చెందిన రేషన్ డీలర్ నరసింహలను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్ కు తరలించినట్లుగా తెలిపారు.ఈ కేసులో సాగర్ సర్కిల్ సీఐ బీసన్న సూచనలతో నిందితులను పట్టుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజయపురి టౌన్ ఎస్ ఐ సంపత్, ఏ ఎస్ ఐ గురునాథం హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాబు, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రామకోటి,జావిద్, సురేష్, హెూం గార్డ్ నరసింహ లను డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అభినందించారు.

శ్రీ కృష్ణవేణి హై స్కూల్‌లో స్వపరిపాలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్‌లో మంగళవారం విద్యార్థులు అధికారుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల రాజకీయ నాయకుల పాత్రలను పోషిస్తూ స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ప్రతిభకనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువు, ఆటలు పాటలతో పాటు సామాజిక స్పృహను కల్పించే ఉద్దేశంతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్ చైర్మన్ మట్ట సబిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని ఎస్‌పీఆర్ పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థుల వేషధారణలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా అధికారులుగా, అనధికారులుగా, రాజకీయ నాయకులుగా పోషించిన పాత్రలు అందరిని ఆకట్టుకున్నాయని, ముందు ముందు భవిష్యత్తులో తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో ఏకాగ్రత, కోల్పోకుండా లక్ష్యాల వైపు పయనించి చదువుతోపాటు సంస్కారము విలువలతో కూడినటువంటి సమాజాన్ని ఏర్పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్, శ్రీపతి రెడ్డి , డైరెక్టర్లు విష్ణుమూర్తి ఉపేందర్ రెడ్డి ఉమామహేశ్వర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రారంభమైన మహాశివరాత్రి వేడుకలు

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఉదయం మూల విరాట్ కు అభిషేకము, మామిడి తోరణాలు, చలవ పందిర్లు, కలశ స్థాపన రుద్రహోమము మంత్రపుష్పము నీరాజనం తదితర కార్యక్రమాలు వైభవోపేతంగా ఆలయ పూజారి జిగురు లక్ష్మీనరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు కందాల ప్రవీణ రత్నారెడ్డి, కొండ వెంకన్న గౌడ్, బొప్పని యాదగిరి, చెన్న చంద్రశేఖర్, గీతా మందిర సభ్యులు మంచుకొండ సోమయ్య, కొత్తూరు వెంకటేశ్వర్లు, సత్యసాయి అధ్యక్షులు గర్రె శ్రీనివాస్, కోటగిరి శ్రీనివాస్, శంకర్ తదితరులుపాల్గొన్నారు.

బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామానికి చెందిన శేషంప్రణీత్ పురోహితుడు అనారోగ్యంతో మృతిచెందగా ఆ విషయం తెలుసుకున్న తనతోటి బాల్యమిత్రులు జిల్లా పరిషత్ హైస్కూల్ మర్యాల 1996-97 టెన్త్ బ్యాచ్‌కు చెందిన తోటిమిత్రులు చలించిపోయి వాట్సాప్ వేదికగా ఒకరికొకరు చర్చించుకుని తమకు తోచిన ఆర్థికసాయాన్ని జమచేసి రూ.46వేలను ప్రణీత్ కుటుంబసభ్యులకు అందజేశారు.స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకుట్ల ఈశ్వర్‌యాదవ్, దాసరి సూర్య ప్రకాష్‌రెడ్డి, చిలుకూరి గోవర్ధన్‌రెడ్డి, దేశెట్టి నరేందర్, నముండ్లసుధాకర్ పాల్గొన్నారు.

చందుపట్లలో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి సహకారంతో బేతేస్థ ఆధ్వర్యంలో చందుపట్ల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చందుపట్ల మాజీ సర్పంచ్ చిన్నం పాండు, కంకల కిష్టయ్య, బేతేస్థ చైర్మెన్ జాన్‌ప్రసాద్, సుర్వి సంపత్‌గౌడ్, మహేష్, దినకర్ డేవిడ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి, 300 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్త పరీక్షలు, బీపీ, షుగర్, ఎక్స్‌రే,ఈసీజీ, కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ చేశామని మెడికల్ క్యాంపు టీమ్ లీడర్ జంగా జయరాజు తెలిపారు.

జీవిత లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి

నవ తెలంగాణ- నకిరేకల్

యుక్త వయసులో విద్యార్థినిలు ఎలాంటి ఆకర్షణకు లోను కాకుండా జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని జిల్లా సంక్షేమ వయోవృద్ధుల శాఖ అధికారి కృష్ణవేణి సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ , శిశు , వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో - బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు ఎట్టి పరిస్థితుల్లో చేసుకోవద్దన్నారు. ఒకవేళ బాల్యవివాహాలు చేసినట్లయితే 1098 నెంబర్ కు డయిల్ చేయాలని సూచించారు. బాల్యవివాహాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినీలకు న్యాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్ కిరణ్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ మేక నాగయ్య, ఒగోడు ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి యోగశ్వి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ జి. సునీత, అంజమ్మ పద్మావతి, సరిత, కళావతి, శారద, భవాని, పోషక్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ సాగర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు రిబికా, శ్రీదేవి, భాగ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పాల్గొన్నారు.

కవి జాషువాకు నివాళి

నవతెలంగాణ- నాగార్జునసాగర్

తెలుగు సాహితీ లోకానికి చిరపరిచితులు,, కవి, రచయిత, అవధాని, 'రస రేఖ' పత్రిక స్థాపకులు ముంగర జాషువా కు సాహితీ లోకం ఘనంగా నివాళులర్పించింది. నాగార్జునసాగర్, హిల్ కాలనీకి చెందిన ముంగర జాషువా(77)ఈ నెల 24న స్వగృహం లో తుది శ్వాస విడిచారు . రస తపస్వి డా. సంజీవదేవ్ కి అత్యంత సన్నిహితులు అయినా జాషువా రస రేఖ పత్రిక ప్రారంభించి, స్వీయ సంపాదకత్వంలో దశాబ్దం పైగా నడిపారు. మిసిమి పత్రిక సంపాదక వర్గంలో ఒకరిగా వ్యవహరించి , అనేక విలువైన వ్యాసా లు రాశారు. బుద్దిస్ట్ ఫిలాసఫీతో రాసిన వ్యాసాలు ఎంతో ప్రామాణికాలు. హిల్ కాలనీలో సాహిత్య వేదికను స్థాపించి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. సమకాలీన సాహితీ వేత్తలు, కవులు, వివిధ రంగాల ప్రముఖులకు ఆత్మీయులైన జాషువా ఆకస్మిక మృతి సాహిత్య, కళా రంగాలకు తీరని లోటు అని సృజన కళలవేదిక పక్షాన కవిరాజు ప్రముఖ కవి సాహిత్య వేత్త ముంగర జాషువకి ఘన నివాళి అర్పించారు. జాషువా మృతి పట్ల నాగార్జునసాగర్ కు చెందిన సాహితీ అభిమానులు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న శివాలయాలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని రెడ్లరేపాక, కంచనపల్లి, సంగెం, పులిగిల్ల, ఎం.తుర్కపెల్లి, వెల్వర్తి, శ్రీ మత్స్యగిరి లక్ష్మి నర్సింహాస్వామి ఆలయం, ఆరూర్ వివిధ గ్రామాలలో నేడు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేస్తున్నారు. సంగెం లోని భీమలింగం వద్ద బ్రిడ్జి నుండి లింగం వరకు ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు వెంట దాతల సహకారంతో విద్యుత్ స్తంభాలు, బోరు మోటారు ఏర్పాటు చేశారు. ఆలయాల వద్ద భక్తులకు ఎండ వేడిమికి చలువ పందిళ్ళు,



ఆలేరులో...

నీటి వసతి కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు.

రామన్నపేట: ఈనెల 26న భక్తిశ్రద్ధలతో నిర్వహించే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలవ్యాప్తంగా శివాలయాలను ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు.మండలంలోని నిదానపల్లి గ్రామంలోని మల్లన్నగుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబసమేత మల్లికార్జునస్వామి ఆలయం, ఇంద్రపాల నగరంలోని శంకరుని గుట్టపై ఉన్న శివాలయం, సిరిపురం గ్రామంలోని శ్రీ పార్వతి పరమేశ్వరాలయం, బాచుపల్లి గ్రామంలోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయం, మండలకేంద్రంలోని సదాశివాలయం, పురాణ మఠశివాలయం, నీర్నెముల గ్రామంలోని శివాలయం, వెల్లంకి, బి.తుర్కపల్లి, మునిపంపుల, లక్ష్మాపురం, శోభనాద్రిపురం, జనంపల్లి, కక్కిరేణి గ్రామాలలోని శివాలయాలపై విద్యుత్ దీపాలతో అలంకరించి, ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. భక్తుల కోసం అనేక సౌకర్యాలను ఆలయాల కమిటీ సభ్యులు కల్పించారు.

భువనగిరి: శివరాత్రి పండుగ పురస్కరించుకొని జిల్లాలోని పలు శివాలయాలు విద్యుత్ కాంతులతో, పూలతో ముస్తాబయ్యాయి. పలు గ్రామాల్లో ముఖ్యంగా బీబీనగర్ పడమటి సోమవారం గ్రామంలోని బసవ లింగేశ్వరస్వామి, భువనగిరి పట్టణంలోని పచ్చలకట్ట సోమేశ్వరాలయం, యాదగిరి గుట్టలోని రామలింగేశ్వరస్వామి, సైదాపురం శివాల యం వలిగొండ మండలంలోని రెడ్లరేపాక భవాని శివాలయం, పొద్దుటూరు గ్రామంలోని శివాలయం సంగెం శివాలయం తో పాటు జిల్లాలోని పలు శివాలయాల వద్ద పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. శివ మాల వేసిన భక్తులు శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

నింగికేగిన పండ్ల ధరలు

శివరాత్రి రోజు పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్షలు ఉంటారు ఉపవాస దీక్ష ఉపసహరించుకునేటప్పుడు ఖర్జూర పండ్లతో పాటు ఇతర పనులను ఆహారంగా స్వీకరిస్తారు. కర్బుజా, పుచ్చ, సంత్ర, అరటి, జామ, యాపిల్ పండ్ల ధరలు పెరిగిపోయాయి.

ఆలేరుటౌన్: ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సోమేశ్వరాలయం, శరబణాపురంలోని ఉమామహేశ్వర ఆలయం, తూర్పు గూడెం, మంతపురి, కొల్లూరు తో పాటు ఇతర గ్రామాలలోని శివాలయాలు, ఆలేరు పట్టణంలోని శివాలయం, చండికా సహిత శివాలయం, సాయి గూడెం శివాలయం, మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తా



భువనగిరిలో..

బయ్యాయి. అందమైన డిజైన్లతో కలర్లు వేసి రంగురంగుల విద్యుత్ దీపాలు అలం కరించారు. మామిడి తోరణాలు కట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా క్యూ లైన్ కొరకు ఏర్పాట్లు చేశారు. ఒక పొద్దులో ఉన్న భక్తులకు, పండ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశామని శివాలయ అర్చకులు పంతులు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. ఒక్కపొద్దు విడిచినా భక్తులకు భోజనాలు ఏర్పాటు గురువారం ఉంటుందన్నారు. ఛండికా సహిత శివాలయం అర్చకులు ములకల రఘు మాట్లాడుతూ లింగోద్భవ సమయంలో 108 కళాశాలతో ప్రయాగ త్రివేణి సంగమం నుండి తెచ్చిన గంగాజలంతో అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల పట్టణ వ్యాప్తంగా ఇతర ఆలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముత్సాబ్ అవుతున్నాయి. ఒక్కపొద్దులు ఉండే భక్తులు ముందుగానే పండ్లు పూలు ఇతర సామాగ్రి వస్తు సామాగ్రిని కొనుగోలు చేశారు. ఆలేరు పట్టణం, మండలంలో గ్రామాలలో మహిళా భక్తులు ఫిబ్రవరి చివరి మంగళవారం కావడంతో ఎల్లమ్మకు కళ్ళు గుడాలు వేసి ఒక్క పొద్దులు ఉండి నైవేద్యం సమర్పించారు. బుధవారం అంత శివనామస్మరణలతో ఆలయాలు, వైభవోపేతంగా హర మహాదేవ శంభో శంకర అంటూ మార్మోగానున్నాయి.



సంపత్ కుటుంబాన్ని పరామర్శించిన నల్లమోతు సిద్ధార్థ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని వినోభానగర్‌కు చెందిన కోడిరెక్క సంపత్(35) సోమవారం రాత్రి అనుమానస్పద స్థితిలో మృతిచెందారు. విషయాన్ని బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు యర్రమళ్ల దినేష్ ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నేత నల్లమోతు సిద్ధార్థ సంపత్ నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంపత్ మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకోని వారిని ఓదార్చి మనోధైర్యం కల్పించి రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పట్టణ సీనియర్ నాయకుడు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బల్లెం అయోధ్య, శిరసనగండ్ల ఈశ్వర్‌చారి, వింజం శ్రీధర్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎండి. షోయబ్, చార్లీ, చిన్నప్ప, అశోక్, శివరాం, అమర్‌నాద్, మహేష్‌గౌడ్ ఉన్నారు.

'విజ్ఞాన్'లో ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-భువనగిరి



విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం స్థానిక వైఎస్సార్ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వీడ్కోలు జరుపుకున్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మెన్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్,వైస్‌చైర్మెన్ దరిపల్లి నవీన్‌కుమార్,కరస్పాండెంట్ మల్లికార్జున్, ప్రిన్సిపాల్ బర్ల భిక్షం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కోర్సు పూర్తి చేసుకొని కళాశాల నుండి వెళ్ళిపోతున్నందుకు చాలా బాధగా ఉందన్నారు.వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ టెక్నాలజీ ఒకేషనల్ కోర్స్ పూర్తయిన విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సు లో డైరెక్ట్ గా రెండవ సంవత్సరంలో చేరవచ్చునని మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ కేవలం రెండు సంవత్సరాల లోనే పూర్తి చేయవచ్చన్నారు.కరస్పాండెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ క్రమశిక్షణ ఉన్నప్పుడు మాత్రమే మన భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు.ప్రిన్సిపాల్ బర్లభిక్షం మాట్లాడుతూ విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కూడా ప్రథమ స్థానంలో ఉంటారన్నారు.జిల్లా రాష్ట్రస్థాయి ర్యాంకులు ఒక్క మా విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలని సాధిస్తుందని గర్వంగా తెలియజేశారు.విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరించాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహ, నరేందర్, రాజు, వెంకటేష్, పూర్వ విద్యార్థులు ఆదిత్య, గణేష్ హత్య అనే నూతన సినీ హీరో,ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్ట శంకర్ పాల్గొన్నారు.

దరిపల్లి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

శ్రీ విజ్ఞాన్ ఒకేషనల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మెన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు అధ్యాపకులు దరిపల్లి ప్రవీణ్‌కుమార్‌కు సన్మానించి కేక్ కట్ చేయించి, విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థులు, కృషి ఐటీఐ ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు, శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల



గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కార్యదర్శి దయానంద మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్ , ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శి సైదులు , కోశాధికారి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మోదిని గూడెం గ్రామానికి చెందిన బరిసెట్టి సత్తమ్మ దశదినకర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుముల నాగయ్య, బరిశెట్టి సత్యనారాయణ, నాగరాజు, జానయ్య, శ్రీనివాస్, సృజన్ కుమార్, వెంకన్న, ఎల్లయ్య, పాల్గొన్నారు.

న్యూ విజన్ లో స్వపరిపాలన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని న్యూ విజన్ పాఠశాలలో సుపరిపాలన వేడుకలు మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానమంత్రిగా పి. వైష్ణవి, ముఖ్యమంత్రిగా పి కీర్తన, గవర్నర్ గా ఎస్. జాహ్నవి, ఎమ్మెల్యేగా ఎస్. శ్రావణి, జిల్లా కలెక్టర్ గా డి.హాసిని, డిఇఒగా ఎం. పూజిత తో పాటు పలువురు వివిధ పాత్రలు ధరించారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశంలో వివిధ పాత్రలు ధరించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించండి

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు బీసీలే ఉన్నప్పటికీ కొన్ని యూనియన్లు అగ్రవర్ణాలను అభ్యర్థులుగా కేటాయించి బీసీ ఉపాధ్యాయులను ఓటు వేసే వ్యక్తుల్లాగానే చూస్తున్నా అగ్రవర్ణాలకు ఓటు వేయాలని కోరారు. భవిష్యత్తు రాష్ట్ర రాజకీయాల్లో బీసీలే క్రియాశీలకంగా ఉండే అవకాశం ఉందని అన్నారు. బీసీ అభ్యర్థి అయిన పూల రవీందర్‌ను ఉపాధ్యాయులు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజ్, మహేష్‌గౌడ్, సురేష్‌యాదవ్, గంగాధర్, ఉపేందర్, రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

దున్న ఇద్దాస్ ఆరాధనోత్సవాలు

నవతెలంగాణ -పెద్దవూర

తెలంగాణా తొలి దళితకవి, తెలంగాణ వేమన దున్న ఇద్దాస్ ఆరాధనో త్సవాలు నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చింతపల్లి గ్రామం లో మంగళవారం అట్ట హాసంగా ప్రారంభమాయ్యాయి. ఈ ఉత్సావాలకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,ఎం ఎల్ ఏ జయవీర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి,నల్గొండ పార్లమెంట్ ఎంపీ రఘువీర్ రెడ్డి,మాజీ ఎంఎల్ ఏ నోముల భగత్,మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి,మాజీ జెడ్పి టీసీ అబ్బిడి క్రిష్ణారెడ్డి, బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్ పాండు రంగారెడ్డి,హాలియా మార్కెట్ ఛైర్మెన్ తుమ్మపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సుంక రెడ్డి నర్సింహ్మారెడ్డి,ఆర్టీ ఓ జటావత్" రాంకుమార్, టీఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శ బొల్లేపల్లి శ్రీనివాసరాజు, మాజీ ఎంపిటీసీ జటావల జ్యోతి క్రిష్ణ, టీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు జటావత్ రవి నాయక్, బీ జేపి జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ దండ మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కాంసాని భారతి కొండల్, సీపీఐఎం జిల్లా కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ పార్టీలకు అతీతంగా నాయకుడు, ప్రజాప్రతినిధులి హాజరవు తున్నారని నిర్వాహకులు తెలిపారు.ఈ ఆరాధనోత్సవాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా, గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



పోగొట్టుకున్న బంగారు వస్తువును తిరిగి ఇచ్చిన షాపు యజమాని

నవతెలంగాణ-చిట్యాల

హైదరాబాద్‌కు చెందిన గుర్రం గణేష్ సోమవారం చిట్యాల ఫంక్షన్ కి వచ్చిన సందర్భంలో పట్టణ కేంద్రంలోని పూజిత హెయిర్ కటింగ్ సెలూన్ లో షేవింగ్ చేసుకున్న సందర్భంలో చేతి బ్రాస్లెట్ మూడున్నర లక్షల విలువ చేసే వస్తువు షాపులో పడిపోవడంతో ఆ షాపు యజమాని చికిలం మెట్ల అశోక్ తీసి భద్రపరిచి మంగళవారం వారి కుటుంబ సభ్యులకు చేతికి అందించి తన నిజాయితీని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో పాల మహేష్ పాల్గొన్నారు. పలువురు ఆ కాలనీ షాపు చుట్టుపక్కల యజమానులు అందరు కూడా అశోక్ ని అభినందించారు.



ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

- ఎన్నికలు ముగిసే వరకు 163
- బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ -ఖమ్మం -నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు ఈ నెల 27 న జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్టబందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్పీ శరత్‌చంద్రపవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన సభలు,



సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు టీఎస్ఎస్‌పీ సిబ్బందితో పాటు దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకు 163 బిఎన్ఎస్ఎస్ (144) సెక్షన్ అమలు లో ఉంటుందని తెలిపారు. వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్ల స్థానికంగా ఏవ్వరూ ఉండకూడద్దని, లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హెూటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు , రాజకీయ పార్టీ ల వారు తేది 25-సాయంత్రం 4 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని పేర్కొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

నవతెలంగాణ- నకిరేకల్

ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం బిజెపి ఆధ్వర్యంలో నకరేకల్ పట్టణంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్సర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అప్పం అంజయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కాడింగు నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వనం వేణు, యువ మోర్చ అధ్యక్షులు గట్టు శ్రీకాంత్, బూత్ అద్యక్షులు తండు నాగరాజు, మిర్యాల యాదగిరి పాల్గొన్నారు.

సర్వోత్తమరెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమరెడ్డి మొదటి ప్రాధాన్య ఓటుతో గెలిపించాలని మిర్యాలగూడ భాజపా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఇన్చార్జి తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, సునీత రెడ్డిలుకోరారు . మంగళవారం పట్టణంలోని పలు ప్రైవేట్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలో పర్యటించారు. ఆ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు లెక్చరర్సును భారతీయ జనతా పార్టీ దేశం కోసం పాటుపడుతుందని వారి సేవలు గుర్తించి భాజపాకి చెందిన సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలన్నారు. భాజపా గెలిపించడం వల్ల ఉపాధ్యాయల లెక్చరర్ల సమస్యలు సాధ్యమైన త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు సాధినేని శ్రీనివాసరావు, రేపాల పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బంటుగిరి, దేశపోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గ్రామదేవతల గుడుల నిర్మాణానికి 30వేల విరాళం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చెరువు గట్టు గ్రామానికి చెందిన రేగట్టే నరసింహారెడ్డి (చెరువుగట్టు దేవస్థానం మాజీ ధర్మకర్త) నార్కట్పల్లిలోని గ్రామదేవతల గుడుల నిర్మాణానికి రు.30,000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఐత రాజు యాదయ్య, రాదారపు బిక్షపతి, లింగాల రాములు, సామ కొండల్ రెడ్డి, ఇడుకుళ్ళ భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

మునిపంపుల జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సుపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు కలెక్టర్‌గా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా విధులను సక్రమంగా నిర్వహించి అందరిని ఆకర్షించారు. మేము ఉపాధ్యాయులుగా ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి నిర్వహించిన విధులు మాకు ఎంతో సంతోషాన్నిచ్చాయని, విద్యా బోధన విషయంలో ఉపాధ్యాయుల అపెక్ష ఏంటో బోధపడిందని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జనపాల మానస, విద్యాశాఖ మంత్రిగా భాను కౌశిక్, కలెక్టర్ గా ఆయేషా తనీమ్, ఆర్టీవో గా సింధూర, డీఈవోగా చరణ్, ఎమ్మెల్యేగా కార్తీక్, బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డిస్వామి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవ స్ఫూర్తితో ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి వారు పడినటువంటి ఇబ్బందులను మన పాఠశాల అవసరాలను గుర్తించి వారు కూడా క్రమశిక్షణతో, పట్టుదలతో మంచిచదువులు చదివి ఉన్నతవ్యక్తులుగా, ఉపాధ్యాయులుగా అధికారులుగా, ఉద్యోగాలు పొంది వారి సొంత గ్రామాన్ని ఆదర్శవంతంగా రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ -పెద్దవూర

మండలం ప్రాథమిక పాఠశాల బట్టుగూడెం లో మంగళవారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మట్టారెడ్డి ,ఉపాధ్యాయులు అనురాధ, జహీద, అంగన్వాడీ టీచర్ కత్తి శ్రీదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చండూరు : స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో కొండాపురం లో పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు భూతం ముత్యాలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఏ. భద్రయ్య వి. భగవంత రెడ్డి జే. పావని, డి. అరుణ, పి. శ్రీనివాస్ రెడ్డి ఎం. నిర్మల పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ మండలంలోని ప్రాథమి కోన్నత పాఠశాల పాలెంలో ఉపాధ్యాయులు గురువారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వపరిపాలన దినోత్సవం ఆకట్టుకుంది.ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయుల, అధికారుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంటల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు లింగాల నగేష్, టి.నర్సింహమూర్తి, జి. కల్పన, ఎస్కే సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలం లోని మండల ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి లో స్వపరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలలోని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్యాధికారులుగా, ఉపాధ్యాయులు వేషధారణలో చాలా అలరించారు. వారు ఒక్క రోజే ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు తరగతి గదిలో ఎలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారో తెలుసుకున్నారు. ఎం. ఎల్. ఏ గా చరణ్ తేజ్, జిల్లా విద్యాధికారి గా కోరెపాక సమంత , మండల విద్యాధికారి గా కడమంచి చరణ్, కాంప్లెక్స్ హెడమాస్టర్ గా భరత్, హెడ్మాస్టర్‌గా కె..కోమన వ్యవహరించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీమతి వి. జె.నిర్మల మాట్లాడుతూ, మీరు భవిష్యత్తు లో మంచిగా చదువుకొని ఇలాంటి మంచి ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడాలని, కేవలం ఉద్యోగమే కాదు, సంఘ సేవ కూడా చేయడం అలవర్చుకోవాలని,క్రమశిక్షణ తో ఉన్నతంగా బతకాలని మిమ్ములను ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల ను కూడా మంచిగా చూసుకోవాలని కోరినారు. సమాజంలో మంచి వ్యక్తులుగా ఉంటూ బడికి, ఊరికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి . మాధవి, బి. దివ్యలక్ష్మి, ఓ. సరిత పాలొన్నారు.


హాలియాలో..



చండూరులో...